మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట



# మైనర్ల డ్రైవింగ్.. తల్లిదండ్రులకు వార్నింగ్

◆ ప్రత్యేక డ్రైవ్ నిర్వహించిన ట్రాఫిక్ పోలీసుల హెచ్చరిక



తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తున్న పోలీస్ అధికారులు

**మహబూబ్‌నగర్, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:** జిల్లా ఎస్పీ డి.జానకి ఆదేశాల మేరకు మహబూబ్‌నగర్ జిల్లాలో ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో మైనర్ డ్రైవింగ్ పై స్పెషల్ డ్రైవ్" కార్యక్రమం భాగంగా శనివారం ప్రత్యేక వాహన తనిఖీలు నిర్వహించారు. ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ కె.రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన తనిఖీలలో ఐదుగురు మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడ్డారు. వారిని పోలీస్ స్టేషన్‌కు తీసుకువెళ్లి, వారి తల్లిదండ్రులను పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించారు .ఈ సందర్భంగా ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ కె.రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రస్తుతం వేసవి సెలవులు కావడంతో పిల్లలు ఇంటి వద్ద ఉండడం వలన కొంతమంది మైనర్లు ద్విచక్ర వాహనాలు నడుపుతూ రోడ్డుపైకి రావడం గమనించబడుతోందన్నారు. దీనివల్ల రోడ్డు ప్రమాదాలు జరిగి గాయాలు పొందడం, మరికొన్ని సందర్భాల్లో ప్రాణాలు కోల్పోవడం జరుగుతోందని తెలిపారు. చిన్నపాటి నిర్లక్ష్యం కూడా పిల్లలు, తల్లిదండ్రులకు జీవితకాల బాధలకు కారణమవుతుందని హెచ్చరించారు. కాబట్టి తల్లిదండ్రులు తమ పిల్లలకు ఎట్టి పరిస్థితుల్లోనూ వాహనాలు ఇవ్వకూడదని, ఒకవేళ ఇచ్చినట్లయితే చట్టప్రకారం కేసులు నమోదు చేయబడతాయని స్పష్టం చేశారు. కార్యక్రమంలో బాల్య నాయక్ ఎస్ఐ, ట్రాఫిక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు మ్యాపింగ్ పకడ్బందీగా నిర్వహించాలి

◆ అదనపు కలెక్టర్ (రెవెన్యూ) టి. వినోద్ కుమార్



అధికారులతో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్

**వనపర్తి రూరల్, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:** జిల్లాలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియలో భాగంగా ఓటరు మ్యాపింగ్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ (రెవిన్యూ) టి.వినోద్ కుమార్ అధికారులకు ఆదేశించారు. శనివారం అదనపు కలెక్టర్ వనపర్తి మండలం పెద్దగూడెం గ్రామాన్ని ఆకస్మికంగా సందర్శించి ఓటరు మ్యాపింగ్ ప్రక్రియను పరిశీలించారు. గ్రామ పాలన అధికారులు ఈ కార్యక్రమంపై ప్రత్యేక శ్రద్ధ వహించి యుద్ధ ప్రాతిపదికన మ్యాపింగ్ పూర్తి చేయాలని అన్నారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల కింద వచ్చిన దరఖాస్తులను సత్వరం పరిశీలించి అర్హులైన లబ్ధిదారులకు ఆర్థిక సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ సంబంధిత సిబ్బందిని ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న సాధాబైనామా, భూ భారతి దరఖాస్తులను కూడా త్వరితగతిన పరిశీలించి నివేదికలు సమర్పించాలని సూచించారు. తహసీల్దార్ కార్యాలయంలో విచారణలో ఉన్న అన్ని రకాల సేవలకు సంబంధించిన దరఖాస్తులను వేగంగా పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఓటరు మ్యాపింగ్ పనుల పురోగతిని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తహసీల్దార్లు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, గ్రామ పాలన అధికారులతో సమీక్షించారు. జిల్లాలో అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేసి ఓటరు మ్యాపింగ్ కార్యక్రమాన్ని సమర్థవంతంగాపూర్తి చేయాలని సూచించారు.

## ఇల్లు లేని ప్రతి నిరుపేదకు ఇందిరమ్మ ఇల్లును మంజూరు చేస్తాం

● వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

**ఖిల్లాగణపురం ఏప్రిల్25, ప్రభాతవార్త:** ఇల్లు లేని ప్రతి నిరుపేదకు ఇందిరమ్మ ఇంటిని మంజూరు చేసి ఆదుకుంటామని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు.శనివారం మండలంలో వరి కొనుగోలు కేంద్రాలతో పాటు ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో గుడిసెలు ఉన్న నిరుపేదలందరికీ రాబోయే రెండున్నర సంవత్సరాలలో ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసి ఆదుకుంటామని అన్నారు.ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకున్న వారం దరికీ ఎమ్మెల్యే నూతన అందజేశారు రైతులు కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని దళారులకు అమ్ముకోవద్దని వరి కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకోవాలి సూచించారు. క్వింటాలకు ప్రభుత్వం నిర్ణయించిన ధరతో పాటు సన్నబడ్లకు 500రూపాయల బోనస్ అందజేస్తామన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారెంటీ లతోపాటు అనేక సంక్షేమ కార్యక్రమాలను చేపడుతుందని ప్రతిపక్షాలుఅనవసరంగా రాద్ధాంతం చేస్తున్నాయని విమర్శించారు. తిరుమలయపల్లి, కమాలుద్దీన్పూర్ ఆగారం ఘనపురం షాపూర్ గ్రామాలలో పిఎసిఎస్‌తో పాటు ఐకెపి వారి ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులతోపాటు తహసిల్దార్ సుగుణ, రమేష్ నాయుడు ఏఈ నాయకులు సాయి చరణ్‌రెడ్డి, శ్యాంసుందర్‌రెడ్డి, రామాంజనేయులు, ప్రకాష్, బాలకృష్ణారెడ్డి, మురళీధర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి ఉమేష్, పలువురు నాయకులు పాల్గొన్నారు.



ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే మేఘారెడ్డి

## రెవెన్యూ అధికారుల మెరుపు దాడులు

● ఆన్లైన్ మాటున ఆఫ్‌లైన్‌తో జోరుగా ఇసుక తరలింపు

● అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్న రెండు ట్రాక్టర్ల పట్టివేత



మొల్గర దుందుభి వాగు నుంచి వెళ్తున్న ఇసుక ట్రాక్టర్ల అనుమతుల పత్రాలను పరిశీలిస్తున్న ఉప తహసీల్దార్ రమేష్

**ఉప్పునుంతల, ఏప్రిల్ 25 ప్రభాతవార్త:** మండలంలోని దుందుభి వాగు నుంచి ఆన్లైన్ మాటున ఆప్ లైన్ జోరుగా సాగుతున్నట్లు తెలుసుకున్న రెవెన్యూ అధికారులు మెరుపు దాడులు నిర్వహించారు. శనివారం ఆన్లైన్ మాటున ఆప్ లైన్ అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్లను రెవెన్యూ ఉప తహసీల్దార్ రమేష్ మెరుపు దాడులు నిర్వహించి రెండు ట్రాక్టర్లు పట్టుకున్నారు. వారంలో శనివారం చివరి రోజు కావడంతో అధికారులు ఎవరూ రారు అని భావించి మాఫియ దారులు అడ్డ దారిన అక్రమంగా ఇసుకను తరలిస్తున్నట్లు తెలుసుకున్న ఉప తహసీల్దార్ రమేష్ ఆన్లైన్ ద్వారా నడుస్తున్న ఇసుక ట్రాక్టర్లు తనిఖీలు చేయగా రెండు ట్రాక్టర్లు అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను ఉప తహసీల్దార్ రమేష్ పట్టుకున్నట్లు ఆయన వివరించారు.

# జాతీయస్థాయి వేడుక.. జడ్చర్ల వేదిక



◆ అండర్ 17 జాతీయ స్థాయి క్రికెట్ పోటీలకు సర్వం సిద్ధం

◆ నేటి నుంచి మే1 వరకు క్రీడా పోటీలు

◆ రిజిస్ట్రేషన్ చేసుకున్న 31 జట్లు

◆ ఏర్పాట్లను పర్యవేక్షించిన డీఈవో ప్రవీణ్ కుమార్, ఎంఈఓ మంజుల దేవి

**జడ్చర్ల, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:** జాతీయ స్థాయి క్రీడా పోటీలకు జడ్చర్ల వేదిక కానుంది. అండర్ 17క్రికెట్ విభాగంలో ఏప్రిల్ 26 నుంచి మే 1 వరకు వారం రోజులపాటు క్రీడా సందడి నెలకొన్ననున్నది. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్‌జిఎఫ్) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోటీలకు ఇప్పటికే జాతీయ స్థాయిలో 31 జట్లు ఆన్లైన్ ద్వారా నమోదు చేసుకోగా, శనివారం సాయంత్రం వరకు 28జట్లు రిపోర్ట్ చేశాయి.పోటీలను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు అధికార యంత్రాంగం ఏర్పాట్లు పూర్తి చేసింది.

జడ్చర్లలో జరిగే అండర్ 17 క్రికెట్ బాలుర టోర్నమెంట్ ఏర్పాట్లను జిల్లా విద్యాశాఖ అధికారి ప్రవీణ్ కుమార్ మండల విద్యాశాఖ మంజుల దేవి శనివారం పర్యవేక్షించారు.బాలురకు వసతి ఏర్పాటు చేసిన స్వామినారాయణ్ గురుకుల పాఠశాలనువారు సందర్శించి అక్కడ వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన క్రీడాకారుల రిజిస్ట్రేషన్, క్రీడాకారులకు కావలసిన వసతి సౌకర్యాలను నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన క్రీడాకారులను వ్యక్తిగతంగా కలిసి వసతుల విషయంలో అడగడం జరిగింది. అనంతరం పాఠశాలలో క్రీడాకారులు ఉంటున్న గదులను పరిశీలించారు. అనంతరం ప్రారంభోత్సవ వేదిక గురించి ఏర్పాట్ల గురించి అతిధుల రాక పై చర్చించారు.



ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న అధికారులు

**ఐదు ప్రధాన క్రీడా ప్రాంగణాల్లో పోటీలు..**

1 స్వామి నారాయణ గురుకుల్ క్రికెట్ మైదానం, జడ్చర్ల
2. జడ్చర్ల మినీ స్టేడియం( డా. బిఆర్‌ఆర్ డిగ్రీ కళాశాల)
3.సమర్థ పాఠశాల(తిరుమల హిల్స్ )
4.ఎస్సార్ క్రీడా మైదానం మహబూబ్‌నగర్ 5. ఎండి సీఏ మైదానం మహబూబ్ నగర్ పై క్రీడా మైదానంలో ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు సాయంత్రం 3 గంటల నుండి నుంచి 6గంటల వరకు పోటీలు నిర్వహించనున్నారు. ఆదివారం జరగబోయే ప్రారంభోత్సవ కార్యక్రమానికి స్థానిక శాసనసభ్యులు అనిరుద్ రెడ్డి, క్రీడా శాఖ మాత్యులు వాకిటి శ్రీహరి, ప్రొఫెషన్ అండ్ ఎక్సైజ్ శాఖ మాత్యులు జూపల్లి కృష్ణారావు, ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి పాల్గొననున్నారు. విద్యాశాఖ అధికారి వెంట ఎస్జీఎఫ్ కార్యదర్శి శారద భాయ్ పీడీ పీఈటి అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ధూమర్ల నిరంజన్, ఆర్గనైజింగ్ కార్యదర్శి మోయిన్,మీడియా ఇన్చార్జ్ఆనంద్ కుమార్, కృష్ణయ్య పీడీలు గజానంద్, నాగరాజు, రఘు, విజయ్, సుగుణ మేరీ పుష్ప తదితరులు పాల్గొన్నారు.



ఏర్పాట్లు చేస్తున్న దృశ్యం

# సొంతింటి కల నెరవేర్చడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

● పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

**కొల్లాపూర్, ఏప్రిల్25,ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ రంగాలకు సమాన ప్రాధాన్య తనిస్తూ పేదల సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతోందని పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు. శనివారం కొల్లాపూర్ నియోజకవర్గంలో పర్యటించిన ఆయన పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేనప్పటికీ చిత్తశుద్ధితో అభివృద్ధి, సంక్షేమ ఫలాలను అమలు చేస్తున్నామని, బడుగుబలహీన వర్గాలకలను నిజం చేయడానికి ప్రభుత్వం ముందుకు సాగుతుందని అన్నారు. పర్యటనలో భాగంగా మంత్రి జూపల్లి బోడ బండతండాలో మంజూరైన 35 ఇళ్లలో 3 ఇళ్లకు, అలాగే ఎల్లూరు గ్రామంలో మంజూరైన 39 ఇళ్లలో 3ఇళ్ల నిర్మాణానికి ఆయన భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇళ్లు లేని అర్హులైన పేదలందరికీ గూడు కల్పించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందని ఆయన వివరించారు.ఈ పథకం కిందరాష్ట్ర వ్యాప్తంగా రూ.22, 500 కోట్ల అంచనా వ్యయంతో మొత్తం 4.50లక్షల ఇళ్లను నిర్మించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని,ప్రస్తుత బడ్జెట్‌లో రూ.5,500 కోట్లను కేటాయించిందని చెప్పారు. అంతకుముందు కొల్లాపూర్‌లోని క్యాంపు కార్యాలయంలో అంగన్ వాడీ టీచర్లకు మొబైల్ ఫోన్లను పంపిణీ చేశారు. ఆధునిక సాంకేతికతతో అంగన్‌వాడీ సేవలనుమరింత బలోపేతం చేయడమే దీని ఉద్దేశమని చెప్పారు. అనంతరం పెంట్లవెల్లి, వీపనగండ్ల, చిన్నంబావి మండలాలకు చెందిన 70 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను అందజేశారు. ఆడబిడ్డల పెళ్లిళ్లకు ఆర్థిక భరోసా కల్పించడంలో ఈ పథకాలు ఎంతో దోహద పడుతున్నాయని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులు,అంగన్‌వాడి టీచర్లు,కళ్యాణ లక్ష్మి చెక్కు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



అంగన్‌వాడీ టీచర్లకు మొబైల్ ఫోన్లను పంపిణీ చేస్తున్న మంత్రి జూపల్లి



ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న మంత్రి

# శాస్త్రీయ విశ్లేషణలో ఫోరెన్సిక్ సైన్స్ కీలకపాత్ర

● పాలమూరు విశ్వవిద్యాలయ ఉపకులపతి శ్రీనివాస్

**మహబూబ్‌నగర్, ఏప్రిల్ 25, ప్రభాతవార్త :** నేరాలను పరిష్కరించడానికి అనుమానితులను గుర్తించడానికి న్యాయపరమైన విచారణలో సాయపడటానికి భౌతిక, డిజిటల్ సాక్షాల యొక్క నిష్పాక్షికమైన, శాస్త్రీయ విశ్లేషణను అందించడం ద్వారా ఫోరెన్సిక్ సైన్స్ న్యాయ అభ్యాసములో కీలకపాత్ర పోషిస్తుందని పాలమూరు విశ్వవిద్యాలయ ఉపకులపతి జి. ఎన్ శ్రీనివాస్ అన్నారు. పాలమూరు విశ్వవిద్యాలయం సెంట్రల్ లైబ్రరీ ఆడిటోరియంలో పాలమూరు విశ్వవిద్యాలయం న్యాయ కళాశాల, క్లూ ఫోర్ ఎవిడెన్స్ సంస్థ ఆధ్వర్యంలో శనివారం ఉదయం వర్క్ షాప్ ను పాలమూరు విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొ॥ జిఎన్ శ్రీనివాస్, రిజిస్ట్రార్ పాలమూరు విశ్వవిద్యాలయం ప్రొ॥ పి. రమేష్ బాబు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించి అనంతరం మాట్లాడారు. పాలమూరు విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రొ॥ పి రమేష్ బాబు మాట్లాడుతూ పాలమూరు విశ్వవిద్యాలయం న్యాయ కళాశాల ఇప్పటివరకు రెండు ప్రత్యేక కార్యశాలలను నిర్వహించిందని భవిష్యత్తులో న్యాయ విద్యార్థులకు ఏఐ ద్వారా శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. న్యాయ శాస్త్రము అధ్యయనం చేయడం ద్వారా ప్రజలకు సేవ చేసే అవకాశం ఉంటుందని, రోజువారీగా జరిగే పాఠ్యాంశాలతో పాటు ఇటువంటి కార్యశాలలు అనుభవ పూర్వక అధ్యయనం చేయడం ఎలా చేయాలో నేర్పుతుంది అని అన్నారు. క్లూ 4 ఎవిడెన్స్ సంస్థ డైరెక్టర్ ఫణిందర్ ఫోరెన్సిక్ సైన్స్ యొక్క ప్రాధాన్యత, మాక్ క్రైమ్ సీన్ గూర్చి ప్రాక్టికల్గా వివరించారు. ఎవిడెన్స్ అనేది న్యాయవిభాగంలో అత్యంత ప్రాధాన్యత కలిగినదని వివరించారు. పాలమూరు విశ్వవిద్యాలయం న్యాయ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు మాక్ డెమోనిస్ట్రేషన్, వివిధ కేసులలో ఫోరెన్సిక్ పరిశోధన , ఫోర్ ఎన్ సిక్స్ సైన్స్, అండ్ లీగల్ అప్లికేషన్స్, పరిశోధన రుజువు పై చర్చించారు. ఈ సభకు కళాశాల ప్రిన్సిపాల్ డా. జె.మాళవి అధ్యక్షత వహించగా వైస్ ప్రిన్సిపాల్ డా. భూమయ్య కార్యక్రమ సమన్వయకర్తగా వ్యవహరించారు. కార్యక్రమంలో వెంకట సాయి ప్రసాద్ కన్వీనర్, హెచ్ఓడి, రాధాకృష్ణ, అధ్యాపకులు డా. అనిల్ సింగ్, అశోక్, కిరణ్, శ్రీకాంత్, జగదీష్ 200 మంది న్యాయ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. పాలమూరు విశ్వవిద్యాలయం తో పాటు వనపర్తికి చెందిన ఎస్ డిఎం న్యాయ కళాశాల అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పాలమూరు విశ్వవిద్యాలయ ఉపకులపతి శ్రీనివాస్

## గత వైఫల్యాలను సరిదిద్దుతున్నాం..

■ తెలంగాణలో ప్రజారంజకంగా ప్రజాపాలన ■ కెసిఆర్ గౌరవంగా రాజకీయాల నుంచి వైదొలగాలి

■ 30నెలల్లో 2వేల మందికి పైగా కళ్యాణ లక్ష్మి చెక్కులు ■ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

4



# అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు

● ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, ఎంపీ మల్లు రవి



నూతన ఇండ్ల యజమానులకు స్వీట్లు తినిపిస్తున్న ఎమ్మెల్యే, ఎంపీ

**వెల్దండ, ఏప్రిల్ 25 ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వంలోనే పేదింటి కలలు నెరవేరుతాయని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, ఎంపీ మల్లు రవిలు అన్నారు. మండలంలోని ఎంజి కాలనీ తండా రాఘాయిపల్లి నూతన గ్రామ పంచాయతీలు సీసీ కెమెరాలు లబ్ధిదారులతో కలిసి ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించారు.లబ్ధిదారులతో కలిసి కేక్‌కట్ చేయించివారికి తినిపించి నూతన వస్త్రాలు అందించారు.ఈ సందర్భంగా ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిలు మాట్లాడుతూ గత బిఆర్ఎస్ పార్టీ పాలనలో పేదవారికి ఒక ఇల్లు ఇచ్చిన దాఖలాలు లేవని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రజాప్రభుత్వంలో పేదలు ఎవరు ఇబ్బందులు పడకూడదని, సబండ వర్గాల సంక్షేమ కోసం అనేక కార్యక్రమాలు చేపట్టి దిగ్విజయంగా అమలు పరుస్తున్నారన్నారు. పేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఉచిత విద్యుత్తు సన్న బియ్యం అందిస్తూ వారికి కొండంత ధైర్యాన్ని ఇస్తున్నారని,అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలను అందిస్తామన్నారు. కార్యక్రమంలో పిసిబి నెంబర్ ఠాగూర్ బాలాజీ సింగ్, డిసిసి ఉపాధ్యక్షులు యెన్నం భూపతిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ ఉమా సంజీవ్ యాదవ్, కిసాన్ సెల్ అధ్యక్షులు పర్వత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు హరికిషన్‌నాయక్, తహసీల్దార్ కార్తీక్ కుమార్, ఎంపీడీవో కృష్ణయ్య,ఎంపీఓలక్ష్మణ్, హౌసింగ్‌ఏఈపల్లవి, సర్పంచులు మట్టయాదమ్మ వెంకటయ్యగౌడ్, దస్లీ, రాందాస్, సామ వెంకటయ్య, శ్రీనునాయక్,భాగ్యమ్మ, పూల్‌సింగ్, గునెల శ్రీనివాస్, మమత లక్ష్మణస్వామి,శిరీష వెంకటేష్, రవీందర్ నాయక్, అన్వర్ పాష, మార్కెట్ డైరెక్టర్ కేశమల్లా కృష్ణ,చెర్క రాజశేఖర్, దక్యా నాయక్, కాడురామ్ నాయక్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు ఉన్నారు.

## ఉప్పరిపల్లిలో మద్యపాన నిషేధం

గ్రామంలో ఏకగ్రీవంగా తీర్మానం



ఉప్పరపల్లిలో పోలిసులను సన్మానిస్తున్న సర్పంచ్ బొజ్జ గీతా అమరేందర్ రెడ్డి

**ఉప్పునుంతల, ఏప్రిల్ 25 ప్రభాతవార్త :** తమ గ్రామంలో మద్యపానం విచ్చలవిడిగా విక్రయాలు జరుగుతుండడంతో ఏకంగా గ్రామ సర్పంచ్ బొజ్జ గీతా అమరేందర్‌రెడ్డి ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామంలోమద్యం విచ్చలవిడిగా అమ్మకాలు జరపకుండా కొంత ఆంక్షలు విధించారు. గ్రామంలో సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు విక్రయాలు నిర్వహించాలని సర్పంచ్ పేర్కొన్నారు. రాత్రి 11గంటల నుంచి తిరిగి సాయంత్రం 4:00 గంటల వరకు ఎవరు ఎక్కడ విక్రయాలు జరుపకూడదని వారు హెచ్చరించారు. గ్రామ పంచాయతీ తీర్మానం మేరకు నిబంధనలను ఉల్లంఘిస్తే వారిపట్ల జరిమానావిధించడం జరుగుతుందని వివరించారు. గ్రామ పంచాయతీ తీర్మానం మేరకు నిబంధనలు ఎవరు ఉల్లంఘించిన రూ.5వేలు జరిమానా చెల్లించాల్సిన అవసరం ఉంటుందని హెచ్చరించారు. మద్యం నిషేధం నుంచి కళ్లకు మినహాయించడం జరుగుతుందని పేర్కొన్నారు. గ్రామంలో మద్యపాన నిషేధం పాక్షికంగా నిర్వహిస్తున్నట్లు స్థానిక పోలీసులకు, ఆబ్కారి శాఖ అధికారులకు వివరించినట్లు ఆయన తెలిపారు. గ్రామాభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ చేయూత ను అందించాలని గ్రామస్తులకు వివరించారు.

**ఘనంగా సన్మానం:** గ్రామంలో పారిశుద్ధ్యం లేకుండా చేస్తున్న గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు నిర్వహిస్తున్న పెట్రోలింగ్ పట్ల గ్రామ సర్పంచ్ బొజ్జ గీతా అమరేందర్ రెడ్డి వారికి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉప్పరి పల్లి గ్రామ సర్పంచ్‌బొజ్జ గీతఅమరేందర్‌రెడ్డి,ఉప సర్పంచ్ రేసోజు శ్రీనివాసాచారి, వార్డు సభ్యులు, గ్రామస్తులు, ప్రజలు, మహిళలు పాల్గొన్నారు.

## వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం

**వీపనగండ్ల ఏప్రిల్25, ప్రభాతవార్త:** యాసంగి పంటలకు సంబంధించి వరి కొనుగోలు కేంద్రాలను వీపనగండ్ల మండల కేంద్రంలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటువంటి కేంద్రాన్ని శనివారం నాడు వీపనగండ్ల మండల సర్పంచ్ మీసాల పార్వతమ్మ ప్రారంభించారు. ఆమెతో పాటు మండల కాంగ్రెస్ నాయకులు నారాయణరెడ్డి రఘునాథ్ రెడ్డి ఎస్ రవీందర్ రెడ్డి ఏపీఎం మద్దిలేటి మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం యాసంగిలో వరికొనుగోలు కేంద్రాలను ప్రారంభించి వడ్లను రైతులకు ఇబ్బంది కలగకుండా కొనుగోలు చేయాలని ఆదేశానుసారం వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరుగుతుందని వారు తెలిపారు. అదేవిధంగా లావు సన్న అనే తేడా లేకుండా ఏ గ్రేడువరి రకానికి క్వింటాలు చొప్పున 2389 రూపాయలు ఇవ్వడం జరుగుతుందని సాధారణ రకానికి 2369 రూపాయలు ఇవ్వడంజరుగుతుందని వారు తెలిపారు. గోవర్ధనగిరి కలవరల్ల గ్రామంలో కూడా సోమవారం నాడు కేంద్రాలను ప్రారంభించడం జరుగుతుందనిఆయన తెలిపారు. ఇందులో బుక్ పేపర్ ఈశ్వరయ్య, వార్డు మెంబర్ సుబ్రమణ్య చారి తదితరులు ఉన్నారు.



వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న సర్పంచ్ మీసాల పార్వతమ్మ

## పియూ పరీక్షా ఫలితాలు విడుదల




ఫలితాలు విడుదల చేస్తున్న విసి శ్రీనివాస్

**మహబూబ్‌నగర్, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:** పాలమూరు విశ్వవిద్యాలయం పరిపాలన భవనంలో బీఫార్మసీ మొదటి, మూడవ సెమిస్టర్ రెగ్యులర్ బ్యాక్ లాగ్ రెండవ సెమిస్టర్ బ్యాక్‌లాగ్ పరీక్ష ఫలితాలు బిపిఎడ్ మొదటి, మూడవ సెమిస్టర్ పరీక్ష ఫలితాలను పాలమూరు విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొ॥ జిఎన్. శ్రీనివాస్ శనివారం విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో పాలమూరు విశ్వవిద్యాలయం పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ కె. ప్రవీణ, అకాడమిక్ ఆడిట్ సెల్ డైరెక్టర్ డా. ఎన్. చంద్రకిరణ్, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డా. సిహెచ్ రవికాంత్, బీఫార్మసీ ఎగ్జామ్ కోఆర్డినేటర్ డా. ఏ. ఈశ్వర్ కుమార్, బిపిఎడ్ కోఆర్డినేటర్ డా. బి సురేష్ పాల్గొన్నారు. మూడవ సెమిస్టర్ మొత్తము విద్యార్థులు195 మంది విద్యార్థులు ఉండగా, 79 మంది పాస్ కాగా, 110 మంది విద్యార్థులు ప్రమోట్ అయ్యారు. మొదటి సెమిస్టర్ లో మొత్తం 196 విద్యార్థులు ఉండగా 66 ప్రమోట్ కాగా, గతంలో ప్రమోటెడ్ అయిన 15 అన్ని విద్యార్థులు పాస్ అయ్యారు. 115 రెండవ సెమిస్టర్ బ్యాక్లాగ్ విద్యార్థులు ఉన్నారు. బిపిఎడ్ మొదటి సెమిస్టర్ మొత్తం 139 మంది విద్యార్థులు ఉండగా, 134 మంది పాస్ కాగా 5 మంది ప్రమోట్ అయ్యారు. బిపిఎడ్ మూడవ సెమిస్టర్ లో మొత్తం 313 విద్యార్థులు ఉండగా, పాసైన విద్యార్థులు 275 మంది విద్యార్థులు పాస్ కాగా, 38 మంది ప్రమోట్ అయ్యారు.

## కిసాన్ మోర్చా సభ్యుడికి సన్మానం



శ్రీనివాస్‌రెడ్డిని సన్మానిస్తున్న దృశ్యం

**మదనాపురం,ఏప్రిల్25 ప్రభాతవార్త :** భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా కొత్తకోట చెందిన డాబా శ్రీనివాస్ రెడ్డిని నియమించారు, శనివారం మదనాపురం మండల బీజేపీ పార్టీ అధ్యక్షుడు వంగూరు రామకృష్ణ రెడ్డి అధ్యర్యంలో మండల బీజేపీ నాయకులు కలిసి డాబా శ్రీనివాస్ రెడ్డిని శాలువాతో సన్మానం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నాపై నమ్మకంతో నన్నునియమించిన బిజెపి రాష్ట్ర నాయకులు నాహృదయ పూర్వక ధన్యవాదా లు తెలిపారు.బీజేపీ పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తానన్నారు. ఎంపీపీ,జడ్పీటీసీ ఎన్నికల కోసం క్షేత్ర స్థాయిలో మరింతగా విస్తరించడం శక్త వంచన లేకుండా పూర్తిగా నిబద్ధత క్రమశిక్షణ అంకిత భావంతో నాకు అప్పగించిన బాధ్యతలను, పనిచేస్తూ ముందుకు సాగుతాను ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి మాధవ్ రెడ్డి, మాజీ మండల బీజేపీ అధ్యక్షుడు కృష్ణ యాదవ్, జిల్లా కార్యవర్గ సభ్యులు కొండ వెంకటేష్, అమర్ నాథ్‌శెట్టి, కరెంట్ శివ తదితరులు పాల్గొన్నారు.

## ఐకెపి వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



ఐకెపి వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్న దృశ్యం

**మద్దూరు,ఏప్రిల్ 25 ప్రభాతవార్త :** మద్దూరు మండల పరిధిలోని పాలు గ్రామాల్లో ఐకెపి ద్వారా ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాలను (పిడి) మొగులయ్య, వివిధ గ్రామాల సర్పంచులు,మాజీ పిఎసిఎస్ చైర్మన్ నర్సింహులు, మాజీ జెడ్పిటిసి రఘుపతి రెడ్డి,ఏపీఎం కృష్ణవేణి శనివారం ప్రారంభించారు. మండలంలోని ఖాజీపూర్, చెన్నారెడ్డి పల్లె, అప్పిరెడ్డిపల్లె, చెన్నారం, పల్లె గడ్డ తాండ, దోరపల్లి తదితర గ్రామాల్లో ఐకెపి ద్వారా ధాన్యం కొనుగోలు సెంటర్‌ను ప్రారంభించారు.ఈసందర్భంగా మాట్లాడుతూ రైతులు దళారుల చేతిలో మోసపోకుండా ప్రభుత్వం దాన్యంకొనుగోలు కేంద్రంలో ఐకెపి సొసైటీల సెంటర్‌లో వేయాలని తెలిపారు.రాష్ట్రప్రభుత్వం నిర్ణయించిన ధరలకే వరిధాన్యము చెల్లించాలి ఏ గ్రేడ్ ధాన్యానికి రూ.2389లు, బి గ్రేడ్ ధాన్యానికి రూ.2,369మద్దతుధర చెల్లిస్తున్నట్లు తెలిపారు. సన్న రకం ధాన్యానికి క్వింటాల్‌కి రూ.500 లు బోనస్ హమాలీలకు క్వింటలుకు రూ.40లు ఇవ్వడం జరుగుతుందన్నారు.ఈకార్యక్రమంలో నాయకులు కోస్గి మాజీ మార్కెట్ చైర్మన్ వీరారెడ్డి, హన్మిరెడ్డి, జంగం బాబు,వ్యవసాయ అధికారులు సమైక్య అధ్యక్షురాలు పద్మమ్మ, కార్యదర్శి శశికళ, ఐకెపి సిబ్బంది సందప్ప, మాణిక్యప్ప, వెంకటయ్య, సంజీవులు, వివోలు వివిధ గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కాజ్‌వే నిర్మాణం చేపట్టాలని సర్వే



నిర్మాణపు పనులను చేపట్టాలని పరిశీలిస్తున్న దృశ్యం

**ఉప్పునుంతల, ఏప్రిల్ 25 ప్రభాతవార్త :** మండలంలోని ఉప్పరపల్లి గ్రామం నుంచి అచ్చంపేట నాగర్ కర్నూల్ పిడబ్ల్యూ రోడ్ వరకు ఉన్న రోడ్డు మార్గంలో బంకోని కుంట దిగువ ప్రాంతంలో ఉన్న కల్వర్టును మినీ కాజ్ వే నిర్మాణం చేపట్టాలని సర్వే నిర్వహించారు. వర్షాకాలంలో ఈ కల్వర్టు వద్ద భారీ వర్షపునీరు వారి నడవడానికి వీలు లేకుండా ఉంటుందని, దీనిపై కాజ్ వే నిర్మాణపు పనులు చేపడితే రవాణా మార్గం చేయడానికి ఇబ్బంది లేకుండా ఏర్పడుతుందని టి పిసిసి ఉపాధ్యక్షుడు, నాగర్ కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ సహకారంతో కాజువే నిర్మాణపు పనులు చేపట్టాలని గ్రామ సర్పంచ్ బొజ్జ గీత అమరేందర్ రెడ్డి, పంచాయతీ రాజ్ ఎఇ మహేష్ లు సర్వే నిర్వహించారు. అదేవిధంగా అప్పబండ దగ్గర ఉన్న కల్వర్టు వల్ల వర్షపు నీరు, మహాత్మా గాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకం కింద పారుతున్న నీటి ప్రవాహంతో పంట పొలాలు మునిగి తీవ్రంగా నష్టం వాటిల్లుతుందని దీనిపై అధికారులు పునః ఆలోచన చేసి కల్వర్టు నిర్మాణ పనులను చేపట్టాలని వారు కోరారు. సర్వే నిర్వహించిన వారిలో గ్రామ సర్పంచ్ బొజ్జ గీతా అమరేందర్ రెడ్డి, పంచాయతీ రాజ్ ఎఇ మహేష్ బాబు,ఉప సర్పంచ్ రేసోజు శ్రీనివాసా చారి, పంచాయతి కార్యదర్శి ప్రదీప్ రావు, భాస్కర్ రెడ్డి, రాం చంద్రయ్య, మల్లయ్య, శేఖర్ రెడ్డి, రామకృష్ణ తదితరులున్నారు.

## రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శిగా ఎన్నికైన దొడ్ల బాల్ రెడ్డి



**వీపనగండ్ల ఏప్రిల్ 25, ప్రభాతవార్త:** తెలంగాణ రైతు సంఘం (ఏఐకేఎస్) రాష్ట్ర సహాయ కార్యదర్శిగా ఎన్నికైనట్లు ఆయన తెలిపారు ఈనెల 23, 24, 25 తేదీలలో భద్రాది కొత్తగూడెం జిల్లా కేంద్రంలో జరిగిన తెలంగాణ రాష్ట్ర మహాసభలలో ఈ ఎన్నిక జరిగినట్లు ఆయన శనివారం నాడు తెలిపారు. ఈ మహాసభలలో నూతనంగా రాష్ట్ర కమిటీ ఎన్నుకోవడం జరిగిందని, ఈ రాష్ట్ర కమిటీ మూడు సంవత్స రాల వరకు ఉంటుందని ఆయన తెలిపారు. ఈయన వీపనగండ్ల మండలంలోని గోపాల్ దీన్నే గ్రామానికి చెందిన దొడ్ల బాల్ రెడ్డి విద్యార్థి ఉద్యమం నుండి వామపక్ష రాజకీయాలలో చురుకుగా పాల్గొం టూ విద్యార్థుల సమస్యలపై అనేక పోరాటాలు నిర్వహించి జైలు జీవితం గడిపిన టువంటి వ్యక్తిగా నాయకునిగా ఉన్నాడు. ఇతను ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ఎస్ఎఫ్ఐ కార్మిక సంఘా లలో పనిచేస్తూ జిల్లాల విభజన సందర్భంగా వనపర్తి జిల్లా రైతు సంఘం అధ్యక్షునిగా కార్యద ర్శిగా పనిచేశారు. ఈయన పని విధానంలో గుర్తింపుగా ప్రస్తుతం జరిగిన రాష్ట్ర మహాసభలలో సహాయ కార్యదర్శిగా ఎన్నుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ప్రజా ఉద్యమాలలో చురుకుగా పాల్గొని రైతు సమస్యలపై పోరాటాలు నిర్వహించడం జరుగుతుందని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు ఈయనతోపాటు రాష్ట్ర కమిటీ సభ్యులుగా జి దేవేందర్ బి వెంకటేష్ ను ఎన్నుకోవడం జరిగిందని ఆయన తెలిపారు. ఈయన ఎన్నిక పట్ల వీపనగండ్ల మండల రైతు సంఘం నాయకులు నక్క ఈశ్వర్, ఆశన్న ,వెంకటేశ్వర గౌడ్, హర్షం వ్యక్తం చేశారు.

## ఉపాధి హామీ కూలీలకు ఓఆర్‌యస్ ప్యాకెట్ల పంపిణీ



కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకిట్లను పంపిణీ చేసిన సర్పంచ్

**కొల్లాపూర్,ఏప్రిల్ 25, ప్రభాతవార్త :** పెద్దకొత్తపల్లి మండలంలోని చంద్రబండ తండా గ్రామంలో జాతీయ ఉపాధి హామీ పనులో పని చేస్తున్న కూలీలకు శనివారం గ్రామ సర్పంచ్ కేశావత్ చిట్టి శంకర్ నాయక్, ఉప సర్పంచ్ కేతావత్ శంకర్ నాయక్,పంచాయతీ కార్యదర్శి మహేష్ ,ఆశా వర్కర్లు ఓరల్ రీహైడ్రేషన్ సాల్ట్స్ (ఓఆర్‌యస్) ప్యాకిట్స్ పంపిణీ చేసారు. ఈ సందర్భంగా వారు కూలీలతో మాట్లాడుతూ ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున పని చేసి ఇంటికి వచ్చిన తర్వాత ఓఆర్ఎస్ ను నీటిలో కలిపి త్రాగితే వడ దెబ్బకు గురికాకుండా ఉంటారని తెలియజేసారు.అలాగే ఎండలో పని చేసిన లేదా ఎండలో తిరిగే సమయంలో నల్లని వస్తువులు ధరించకూడదని వారు సూచించారు. ఎండల పట్ల చిన్న పిల్లలతో పాటు అందరూ జాగ్రత్తగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు కేతావత్ భాస్కర్, కేతావత్ సోమనాథ్, నరసింహ, రామశీల, ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# మలేరియాను నియంత్రించాలి

### మహబూబ్ నగర్ డిఎంహెచ్ఓ కృష్ణ




ర్యాలీ ప్రారంభిస్తున్న డిఎంహెచ్ఓ, జిల్లా అధికారులు

**మహబూబ్‌నగర్, ఏప్రిల్ 25 ప్రభాతవార్త :** దోమల ఉత్పత్తిని అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ పరిశుభ్రత పాటించాలని మహబూబ్‌నగర్ డిఎంఅండ్ హెచ్ఓ కృష్ణ సూచించారు.ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని పురస్కరించుకుని మహబూబ్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కుమ్మరివాడి పట్టణ ఆరోగ్య కేంద్రము నుండి ర్యాలీ నిర్వహించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి కృష్ణ ప్రపంచ మలేరియా దినము యొక్క ప్రతిజ్ఞను చేయించి ర్యాలీని ప్రారంభించి అనంతరం ఆయన మాట్లాడారు. ఏటా ఏప్రిల్ 25న ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రజలలో మలేరియా వ్యాపించే విధానాలను నివారణ



ప్రతిజ్ఞ చేస్తున్న వైద్య సిబ్బంది

నియంత్రణ చర్యల గురించి మాట్లాడారు. అనాఫిలిస్ అనే దోమ కుట్టడం ద్వారా మలేరియా వ్యాపిస్తుందని అన్నారు. జ్వరం, చలి, చెమటలు పట్టడము ఒళ్ళు నొప్పులు వ్యాధి యొక్క లక్షణాలు. మలేరియాకు రక్త పరీక్ష ద్వారా నిర్ధారించి మందుల ద్వారా నయము చేయవచ్చును. దోమలు ఉత్పత్తి జరగకుండా పరిసరాల పరిశుభ్రతను ప్రతి ఒక్కరు పాటించాలన్నారు. దోమలు కుట్టకుండా దోమ తెరలు వాడాలన్నారు. కార్యక్రమములో పులి విద్య, కుమ్మరివాడి పట్టణ ఆరోగ్యకేంద్రం వైద్యాధికారిణి తస్లీమా ఫర్హాత్, హెల్త్ ఎద్యుకేటర్లు హన్మంతు, నాగరాజ్ శెట్టి, నాగరాజు, యంపిహెచ్ఈఓ అశోక్ రాజు, శ్రీనివాసులు, రమణ, ఏఎన్‌యంలు, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

# బూత్ స్థాయిలో బలోపేతానికి పీఏసీ సమావేశం

### డిసిసి అధ్యక్షులు కె. ప్రశాంత్ కుమార్ రెడ్డి



సమావేశానికి హాజరైన డిసిసి అధ్యక్షులు కె. ప్రశాంత్ కుమార్ రెడ్డి

**నారాయణపేట, ఏప్రిల్ 25 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాచరణకు సంబంధించి కీలక సమావేశాలు జరిగాయి. పేట జిల్లా డిసిసి కార్యాలయంలో జరిగిన పీఏసీ సమావేశానికి జిల్లా డిసిసి అధ్యక్షులు కె. ప్రశాంత్ కుమార్ రెడ్డి అధ్యక్షత వహించారు. రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పార్టీని బూత్ స్థాయి నుంచి బలంగా నిర్మించాల్సిన అవసరం ఉందని ఆయన స్పష్టం చేశారు. అలాగే ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీలు,సంక్షేమ పథకాలపై సమగ్రంగా అవగాహన కలిగి ప్రజలకు వివరించాలని సూచించారు. కార్యకర్తలు, నాయకులు సమన్వయంతో పని చేసి బూత్ లెవెల్ కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించాలని దిశానిర్దేశం చేశారు. నియోజకవర్గంలో సంఘటన సుజన్ అభియాన్" కార్యక్రమం కూడా జిల్లా డిసిసి అధ్యక్షులు కె. ప్రశాంత్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కోఆర్డినేటర్ రఘుపతి రెడ్డి పాల్గొన్నారు. ఈ నెల 25లోపు మండల అధ్యక్షుల పేర్లను ప్రకటించడం, అలాగే రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని బూత్ స్థాయిలో పార్టీ బలోపేతంపై ప్రధానంగా చర్చించారు ఈ సందర్భంగా కె. ప్రశాంత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ బూత్ లెవెల్ ఏజెంట్ బిఎల్ఏ1 గా జిల్లా అధ్యక్షుడు బాధ్యతలు నిర్వర్తించడంతో పాటు, బిఎల్ఏ 2గా గ్రామ స్థాయిలో బూత్ కమిటీ సభ్యులు సమన్వయం చేయాలని సూచించారు గ్రామ స్థాయిలో పార్టీని మరింత బలంగా నిలబెట్టేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాలలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ విజయ్ కుమార్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ప్రసన్నా రెడ్డి, కోస్గి మున్సిపల్ చైర్మన్ నరేందర్, మక్తల్ మున్సిపల్ చైర్మన్ మానస హనుమంతు, మద్దూర్ మున్సిపల్ చైర్మన్ స్రవంతి జనార్ధన్, నారాయణపేట మార్కెట్ కమిటీ చైర్మన్ సదాశివ రెడ్డి, జిల్లా ఓబీసీ చైర్మన్ గొల్ల కృష్ణయ్య, జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు శరణ్ నాయక్, కిసాన్ సెల్ అధ్యక్షులు గౌస్ దామరగిద్ద పీఏసీ చైర్మన్ ఇదప్ప, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కోట్ల మధుసూదన్ రెడ్డి, జిల్లా ఎన్ఎస్‌యూఐ అధ్యక్షులు దామోదర్ రెడ్డి, జిల్లా పంచాయతీ రాజ్ సంఘటన్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి తదితరులు, వివిధ మండలాల అధ్యక్షులు, ఆశావాహులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# క్రీడా నైపుణ్యాల వెలికితీతకు వేసవి శిక్షణ శిబిరాలు



వేసవి శిక్షణ శిబిరాలను ప్రారంభించిన మాజీ సింగిల్ విండో అధ్యక్షులు రంగినేని శ్రీనివాసరావు

**లింగాల,ఏప్రిల్ 25 ప్రభాతవార్త :** విద్యార్థులలో దాగి ఉన్న క్రీడ నైపుణ్యాన్ని వెలికి తీయడానికి వేసవి క్రీడా శిక్షణ శిబిరాలు దోహద పడతాయని మాజీ సింగిల్ విండో అధ్యక్షులు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు రంగినేని శ్రీనివాసరావు అన్నారు. శనివారం లింగాల హైస్కూల్ క్రీడామైదానంలో నిర్వహిస్తున్న కబట్టి, వాలీబాల్ వేసవి శిక్షణ శిబిరాన్ని సందర్శించి క్రీడాకారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం క్రీడల అభివృద్ధికి పెద్దపీట వేస్తూ గ్రామీణ క్రీడాకారుల ఉన్నతికి చేయూత అందిస్తున్నదన్నారు.క్రీడా శిక్షణశిబిరం ఒక వరం వంటిదని లింగాల హైస్కూల్ క్రీడామైదానంలో కబడ్డీ, వాలీబాల్ క్రీడల్లో మెలుకువలు నేర్చుకోవడానికి కోచ్‌లు అబ్దుల్లా,ఉమలు ఆయా క్రీడల్లో ఇస్తున్న శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. పాఠశాల దశ నుంచే క్రీడల పట్ల ఆసక్తి కనబరిచి చదువుతోపాటు క్రీడలను సమ దృష్టితో చూడాలన్నారు.శారీరక దారుణ్యానికి, మానసిక ఉల్లాసానికి క్రీడలు దోహద పడతాయని అన్నారు. క్రీడలో రాణించి అంతర్జాతీయ స్థాయికి ఎదగాలనన్నారు. ఈ శిబిరాన్ని ప్రత్తి ఒక్క క్రీడాకారుడు సద్వినియోగం చేసుకొని క్రీడలలోని మెలకువలు తెలుసుకొని నైపుణ్యం పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పూజారి ఈశ్వరమ్మ వెంకటయ్య, మాజీ వైస్ ఎంపీపీ నారాయణ గౌడ్,మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శివ,బారి,మల్లేష్, శ్రీశైలం, బైండ్ల నగేష్ ,కోచ్‌లు ఎండీ అబ్దుల్లా, ఉమ తదితరులు పాల్గొన్నారు.

# సమ్మర్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలి



వెల్టూర్‌లో నిర్వహించిన శిక్షణలో పాల్గొన్న విద్యార్థులకు కరచాలనం చేస్తున్న సర్పంచ్ చింతోజు వెంకటేష్

**ఉప్పునుంతల, ఏప్రిల్ 25 ప్రభాతవార్త :** వేసవి కాలంలో క్రీడాకారులకు నిర్వహిస్తున్న శిక్షణ శిబిరాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని వెల్టూర్ గ్రామ సర్పంచ్ చింతోజు వెంకటేష్ పిలుపునిచ్చారు. శనివారం ఉదయం వెల్టూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో నాగర్ కర్నూల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం వేసవి కబడ్డీ శిక్షణ శిబిరాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా శిక్షణ శిబిరంలో శిక్షణ పొందుతున్న క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి, ఉత్సాహాన్ని అందించడంతోపాటు శారీరక దృఢత్వాన్ని క్రమశిక్షణను, నేర్పిస్తాయని అన్నారు. అదేవిధంగా వేసవి కాలంలో శిక్షణ పొందడానికి విచ్చేసిన క్రీడాకారులను అభినందిస్తూ, రాష్ట్రస్థాయిలో నైపుణ్యాన్ని పెంపొందించాలని ఆయన అన్నారు. గతంలో వెల్టూరు గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన 35 వ సబ్ జూనియర్ శిక్షణ శిబిరంలో శిక్షణ పొందిన విద్యార్థులు జాతీయస్థాయిలో కబడ్డీ ఆడి క్రీడాకారులు నందిని, శివాణిలకు వేసవికాలంలో నిర్వహిస్తున్న కబడ్డీ శిక్షణ శిబిరాన్ని మా గ్రామంలో ఏర్పాటు చేసిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెల్టూరు పిడి రమేష్‌కు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. అంతే కాకుండా క్రీడాకారులకు కావలసిన వసతులను ఏర్పాటు చేస్తారని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చింతోజు వెంకటేష్,ఉప సర్పంచ్ ఉప్పరి మల్లయ్య, వార్డు సభ్యులు సుంకర మోనిక నాగరాజు, బూరం నరేష్, పిఇటి రమేష్, దేవాలయ కమిటీ ఉపాధ్యక్షులు గోలి రమేష్,యువ నాయకులు ఉప్పరి బాలరాజు, గ్రామ యువకులు బర్ల రాములు, షకీల్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆన్‌సైట్ కంపోస్టింగ్, ఘన వ్యర్థాల నిర్వహణపై శిక్షణ



కంపోస్టింగ్ యార్డును పరిశీలిస్తున్న అధికారులు

**జడ్చర్ల, ఏప్రిల్ 25, ప్రభాతవార్త :** తెలంగాణ మున్సిపల్ పరిపాలన శాఖ ఆదేశాల మేరకు, జడ్చర్ల మున్సిపాలిటీ వేదికగా శనివారం ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని బోయలకుంట విండ్రో కంపోస్టింగ్ యార్డ్ ను పరిశీలించారు. జడ్చర్ల మున్సిపల్ కమిషనర్ జి. లక్ష్మారెడ్డి ప్రత్యక్ష పర్యవేక్షణలో కార్యక్రమం నిర్వహించగా, సీడిఎంఏ కార్యాలయం నుంచి కంపోస్ట్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ హేమలత నోడల్ ఆఫీసర్‌గా వ్యవహరించారు. ఆమె తడి చెత్తను శాస్త్రీయపద్ధతిలో ఎరువుగా మార్చే సాంకేతిక ప్రక్రియలపై క్షేత్ర స్థాయి సిబ్బందికి పూర్తి అవగాహన కల్పించారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం జడ్చర్ల కేంద్రంగా జరిగిన ఈ శిక్షణలో ఈ క్రింది మున్సిపాలిటీల కమిషనర్లు,శానిటరీ ఇన్స్‌పెక్టర్,ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ పారిశుద్ధ్య సిబ్బంది జడ్చర్ల, భూత్పూర్, మహబూబ్ నగర్,దేవరకద్ర, మక్తల్, షాద్‌నగర్, కొత్తూరు పాల్గొన్నారు. కార్యక్రమంలో జడ్చర్ల మున్సిపల్ కమిషనర్ లక్ష్మారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఆన్‌సైట్ కంపోస్టింగ్ పట్టణ పచ్చదనాన్ని మెరుగుపరిచే లక్ష్యంతో క్షేత్రస్థాయి అమలు బృందాలకు సాంకేతిక మార్గదర్శకత్వం అందించడానికి శిక్షణ నిర్వహించినట్లు తెలిపారు. ప్రజలు ప్రతి ఒక్క ఇంటి నుంచి చెత్త వేరు చేసి మున్సిపల్ వాహనాలకు ఇస్తే అట్టి చెత్తను కంపోస్ట్ చేసి, మున్సిపల్ పరిధిలోని చెట్లకు, పార్కుల చెట్లకు, వ్యవసాయదారులకు విక్రయించవచ్చని వివరించారు.

### "సహాయ ఫౌండేషన్" ఆధ్వర్యంలో

# రూ.లక్ష ఆర్థికసాయం



ఆర్థిక సహాయం కొరకు "సహాయ ఫౌండేషన్" వ్యవస్థాపక అధ్యక్షులు "డా.టంకరి శివప్రసాద్ యాదవ్

**మహబూబ్‌గర్ ఏప్రిల్ 25, ప్రభాతవార్త:** మహబూబ్‌గర్ జిల్లా వీపనగండ్ల మండలం,కొప్పునూరు గ్రామానికి చెందిన "పిల్లిరెడ్డి రామేశ్వరమ్మ(61 సం)" అనే వృద్ధురాలు అనారోగ్యంతో "కామినేని ఆసుపత్రి" ఎల్బీనగర్ లో చేరగా ఆపరేషన్ చేయడానికి "1,00,000/లక్ష రూపాయలు" ఖర్చవుతుందని వైద్యులన్నారు. వారి కుటుంబ సభ్యులు ఆర్థిక సహాయం కొరకు "సహాయ ఫౌండేషన్" వ్యవస్థాపక అధ్యక్షులు "డా.టంకరి శివప్రసాద్ యాదవ్" ని సంప్రదించి సహాయం కోరగా "శివప్రసాద్" వెంటనే "ఆల్ ఇండియా కౌన్సిల్ ఆఫ్ హ్యూమన్ రైట్స్ లిబర్టీస్ సోషల్ జస్టిస్ స్టేట్ ప్రెసిడెంట్" ఎ.రామకాంత్ రెడ్డి" కి సమాచారం ఇవ్వగా వెంటనే సానుకూలంగా స్పందించి వెంటనే ఆసుపత్రికి వెళ్లి "25,000/ ఇరవై ఐదు వేల రూపాయలు" ఆర్థిక సహాయం అందించి అనంతరం వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని కోరడం జరిగింది.

## మిషన్ భగీరథ పైపు లీక్ వృథాగా పారుతున్న నీరు



వృథాగా పోతున్న మిషన్ భగీరథ నీరు

**అచ్చంపేట, ఏప్రిల్,25 ప్రభాతవార్త:** మిషన్ భగీరథ పైపులైన్ లీక్ కావడం త్రాగునీరు వృథాగా పోతుంది.అచ్చంపేట మండలంలోని చెదురు బావి తండా ప్రధాన రహదారి ప్రక్కన చాలా రోజులుగా మిషన్ భగీరథ పైపులైన్ లీక్ అయి నీరు వృథాగా పారుతుంది.పక్కనే విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఉండడంతో ప్రమాదానికి నిలయంగా ఉంది. ఆ ప్రాంతంలో చిన్న మడుగులా తయారై పిచ్చి మొక్కలు ఏపుగా పెరుగుతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు మరమ్మత్తు చేసి నీరు వృథా కాకుండా చూడాలని బాటసారులు బాటసారులు కోరుతున్నారు.

## ఉపాధికూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ



ఓఆర్ ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేస్తున్న సర్పంచ్

**ఉప్పునుంతల, ఏప్రిల్ 25 ప్రభాతవార్త :** స్థానికంగా ఉపాధి కల్పించేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు పరస్తున్న ఉపాధి పనులకు వెళ్లే కూలీలకు శనివారం ఉప్పునుంతల సర్పంచు చింత గాళ్ళ శ్రీనివాసులు ఓఆర్ ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఎండ తీవ్రత అధికంగా ఉందని కూలీలు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందు జాగ్రత్త చర్యలో భాగంగా మండల కేంద్రమైన ఉప్పునుంతల గ్రామ సర్పంచ్ చింత గాళ్ళ శ్రీనివాసులు ఉపాధి కూలీలకు ఓఆర్ ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చింత గాళ్ళ శ్రీనివాసులుతో పాటు ఫీల్డ్ అసిస్టెంట్ మల్లయ్య, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

## ఎన్యూమ రేటర్లకు శిక్షణ

**ఉప్పునుంతల, ఏప్రిల్ 25 ప్రభాతవార్త :** మండలంలో నిర్వహించనున్న జనాభా గణాంక లో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రేపటి నుంచి 29 వరకు మొదటి బ్యాచ్ ఎన్యూమరేటర్లకు , సూపర్‌వైజర్లకు శిక్షణ ఇస్తున్నట్లు తహసీల్దార్ అద్దంకి సునీత పేర్కొన్నారు. ఈ శిక్షణకు పాల్గొనే ఎన్యూమ రేటర్లకు, సూపర్‌వైజర్లకు మధ్యాహ్నం రెండున్నర గంటలకు సెల్ఫ్ ఎన్ మోరెషన్ లకు సెన్సెస్ ద్వారా శిక్షణ ఇవ్వడం జరుగుతుందని వివరించారు.

## మాజీ సర్పంచ్ శివకేశవ రెడ్డిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే ఆల



మాజీ సర్పంచ్ పరామర్శించి మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ఆల

**మదనాపురం, ఏప్రిల్ 25 ప్రభాతవార్త :** దేవరకద్ర నియోజకవర్గ బిఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు జయంతమ్మ మాజీ సర్పంచ్ శివకేశవ రెడ్డి అనారోగ్య సమస్యతో హైదరాబాద్ లోని మెడికేర్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు. ఈ మేరకు సమాచారం తెలుసుకొన్న మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర రెడ్డి శనివారం చికిత్స పొందుతూ హాస్పిటల్‌కు వెళ్లి శివకేశవ రెడ్డిని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని డాక్టర్లు మెరుగైన చికిత్స అందించాలని కోరారు, ఆయన వెంట మాజీ జెడ్పిటిసి కృష్ణయ్య, పట్టణ అధ్యక్షుడు ఆవుల బాలకృష్ణ, మండల నాయకులు శ్రావణ్ కుమార్ రెడ్డి, మనోజ్ కుమార్, మాసన్న, అచ్యుత రెడ్డి, మహేష్, పెంటయ్య తదితరులు ఉన్నారు.

## మంత్రి చేతుల మీదుగా కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

**వీపనగండ్ల ఏప్రిల్ 25, ప్రభాతవార్త:** వీపనగండ్ల మండలానికి చెందిన 43 మందికి కళ్యాణ లక్ష్మి చెక్కులను తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు శని వారం నాడు పంపిణీ చేశారు. ఇందు లో వివిధ గ్రామాలకు సంబంధించి వీపనగండ్ల 15 కల్వరాళ్ల 4 తూము కుంట 3 బొల్లారం 6 గోపాల్దిన్నె 7 పుల్గర్ జర్ల 3 గోవర్ధనగిరి 1 సంపత్ రావు పల్లి 2 సంగినేనిపల్లి 2 వచ్చిన ట్లు స్థానిక తహసిల్దార్ కాజా మైనర్ దిన్ తెలిపారు. పెళ్లి చేసుకున్న ఆడపడుచులకు కళ్యాణ లక్ష్మి ద్వారా 1,16,000 ఇవ్వడం జరుగుతుందని ఆ విధంగా ఇచ్చిన హామీ మేరకు ఈ చెక్కులను ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఇంకా ఆడపడుచులకు సంబంధించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలు ఏవైతే ఉన్నావో వాటిని మహాలక్ష్మి ద్వారా ఆడపడుచులకు ఫ్రీ బస్సు కానీయండి గృహ వినియోగానికి సంబంధించి విద్యుత్తు బిల్లులు కానీయండి ఇప్పటికే నెరవేర్చడం జరిగిందని మిగతావి ఒక్కొక్కటిగా నెరవేర్చడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ చెక్కుల పంపిణీలో నాగర్ కర్నూల్ పర్యాటక శాఖ ప్రతినిధి కల్వరాళ్ల నరసింహ, వీపనగండ్ల ఆర్ఐ కురుమూర్తి నాయుడు, కాంగ్రెస్ పార్టీ నాయకులు వల్లభాపురం నారాయణరెడ్డి, గోపాల్ దిన్నె రఘునాథ్ రెడ్డి, భరత్ రెడ్డి, తదితర నాయకులు మహిళలు ఉన్నారు


చెక్కులను పంపిణీ చేస్తున్న దృశ్యం

## ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించండి

### అడిషనల్ కలెక్టర్ మధుసూదన్ నాయక్

**చిన్న చింతకుంట, ఏప్రిల్ 25 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలపై పంచాయతీ కార్యదర్శులు అవగాహన కల్పించాలని, పనిచేయని పంచాయతీ కార్యదర్శులు సెలవు పై వెళ్లాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ అన్నారు. శనివారం సాయంత్రం మండల కేంద్రంలోని మహిళ సమైక్య సమావేశ మందిరంలో పంచాయతీ కార్యదర్శుల సమావేశానికి ఆయన హాజరై మాట్లాడుతూ మిషన్ భగీరథ, ఇందిరమ్మ ఇండ్లు, ఉపాధి కూలీలపై శ్రద్ధ వహించాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లు ఇంకా ప్రారంభం చేయని వారిపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. కూలీలు ఉపాధి పనులకు ఎందుకు రావడం లేదు దీనిపై దృష్టి సారించి కూలీలను ఉపాధి పనులకు వచ్చేలా చూడాలన్నారు. మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజీలు లేకుండా, పారిశుద్ధ్యం పై ఎప్పటికప్పుడు గ్రామాల్లో పర్యటించి కార్యదర్శులకు తెలియకుండానే పంచాయతీ సిబ్బందిని తాను క్షేత్రస్థాయిలో తెలుసుకుంటానని సున్నితంగా హెచ్చరించారు. రేపటినుండి కలసికట్టుగా పనిచేసి గ్రామప్రగతి కోసం పాటుపడదామని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. మంగళవారం నుండి మండలంలో మార్పు కనబడాలన్నారు. ఈ సమావేశంలో ఎంపీడీవో లక్ష్మి నరసింహ, ఎంపీఓ శ్యాం సుందర్ రెడ్డి, మోసిన్, ఏపీవో నవీన్ కుమార్, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న అడిషనల్ కలెక్టర్

## ముగిసిన శిక్షణ తరగతులు

**నర్వ, ఏప్రిల్ 25 ప్రభాతవార్త:** జనాభాలెక్కలు-2027లో భాగంగా నర్వ మండలానికి సంబంధించిన సూపర్ వైజర్లు,ఎన్యూమరేటర్ల కోసం తహసీల్దార్ మల్లా రెడ్డి ఆధ్వర్యంలో జడ్పి హెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన 3 రోజుల రెండవ బ్యాచ్ శిక్షణ కార్యక్రమం శనివారం తో ముగిసింది. ఈ శిక్షణ కార్యక్రమంలో సూపర్‌వైజర్ లు,ఎన్యుమారెటర్లు పాల్గొన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఈ శిక్షణలో జనాభా లెక్కల సేకరణకు సంబంధించిన విధానాలు, డిజిటల్ పద్ధతుల వినియోగం,సమాచార గోప్యత, ఖచ్చితత్వంపై ప్రత్యేకంగా వివరించారు.జనాభా లెక్కల సేకరణలో ఎన్యూమరేటర్లు సూపర్‌వైజర్ల పాత్ర కీలకం అన్నారు.వారికి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుంటూ,ఖచ్చితమైన సమాచారాన్ని సేకరించేలా శిక్షణ ఇస్తున్నారు. ఈ శిక్షణ వారి పనితీరును మెరుగుపరచడంలో సహాయపడుతుంది.జనాభా లెక్కలు ఖచ్చితత్వంతో నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతతో పని చేయాలని వివరించారు.ఈ శిక్షణ కార్యక్రమంలో ఆయా పాఠాలల ఉపాధ్యాయులు శ్రీనివాసులు, రాములు, మల్లేష్, ఉస్మాన్, సురేష్ తో పాటు మహిళా ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.


శిక్షణ పూర్తి చేసుకున్న సూపర్‌వైజర్లు, ఎన్యుమరేటర్లు

## మహబూబ్‌నగర్ ఫస్ట్‌లో శిక్షణ

### చిన్నారులకు సాంప్రదాయ నృత్యం, ఆర్ట్ అండ్ క్రాఫ్ట్‌లో ఏర్పాటు

**మహబూబ్‌నగర్, ఏప్రిల్ 25, ప్రభాతవార్త :** మహబూబ్‌నగర్ ఫస్ట్ కార్యాలయంలో వివిధ కోర్సుల్లో శిక్షణ పొందుతున్న మహిళలు తమ చిన్నారులను వెంట తీసుకుని వస్తున్న నేపథ్యంలో చిన్నారుల కోసం వేసవి ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి సూచనల మేరకు వేసవి కాలాన్ని సద్వినియోగం చేసుకునేలా చిన్నారులకు సాంప్రదాయ నృత్యం, ఆర్ట్ అండ్ క్రాఫ్ట్‌లో ఉచిత శిక్షణ అందిస్తున్నారు. ఈ శిక్షణను నిష్ణాతులైన శిక్షకుల ద్వారా నిర్వహిస్తున్నట్లు మహబూబ్‌నగర్ ఫస్ట్ పర్యవేక్షకులు గుండా మనోహర్ తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా మహిళలు తమ శిక్షణను ఎలాంటి అంతరాయం లేకుండా కొనసాగించగలుగుతున్నారు. అదే సమయంలో చిన్నారులు కొత్త నైపుణ్యాలను నేర్చుకుంటూ వేసవి సెలవులను సద్వినియోగం చేసుకుంటున్నారు. ప్రత్యేకంగా గ్రామీణ ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు చెందిన పిల్లలకు ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగకరంగా మారిందని తెలిపారు. చిన్నారుల్లో సృజనాత్మకతను పెంపొందించడం, సాంప్రదాయ కళలపై ఆసక్తి కలిగించడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వివిధ కోర్సుల్లో శిక్షణ పొందుతున్న మహిళలు ఎమ్మెల్యే యెన్నం కు కృతజ్ఞతలు తెలిపారు. పిల్లల భవిష్యత్తు కోసం తీసుకుంటున్న ఈ చర్యలు అభినందనీయమని వారు తెలిపారు.

## పాత విద్యుత్ స్తంభాల స్థానంలో కొత్త స్థంభాల ఏర్పాటు

**మక్తల్ టౌన్, ఏప్రిల్ 25 ప్రభాతవార్త :** మక్తల్ మున్సిపాలిటీ 16వ వార్డులో వేసవికాలం ను దృష్టిలో ఉంచుకొని శిథిలావస్థకు చేరుకున్న పాత విద్యుత్ స్తంభాలను తొలగించి కొత్త విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేశామని స్థానిక వార్డు కౌన్సిలర్ అలుకురి పావని తెలిపారు. రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి అడిగిన వెంబడే పాడుబడిపోయిన పాత స్తంభాలను తొలగించి కొత్త విద్యుత్ స్తంభాల ఏర్పాటుకు చర్యలు చేపట్టారని, ఇందుకు వార్డు ప్రజల తరఫునధన్యవాదాలు చెబుతున్నానని అన్నారు.ఇప్పటికే కోట్లాది రూపాయల నిధులతో సిసి రోడ్లు, డ్రైనేజీలు, పైప్ లైన్ పనులు చేపట్టారని,త్వరలోనే మంత్రి వాకిటి శ్రీహరి సహకారంతో అభివృద్ధి కార్యక్రమాలను పూర్తి చేసి పదహారో వార్డును నెంబర్ వన్ స్థానంలో నిలిపేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ అల్కూరి రవికుమార్, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు వల్లంపల్లి లక్ష్మణ్, మార్కెట్ డైరెక్టర్‌లు శాలం బిన్ ఉమర్, రామ్ నారాయణ, రాజశేఖర్, అత్తర్, గఫార్ ,నాసర్ బిన్ ఉమర్, సయ్యద్ వాలుద్దీన్ , రంజాన్ రాజా, వల్లంపల్లి శ్రీనివాసులు, సలావుద్దీన్, మహమ్మద్ ,అనంపల్లి రమేష్, నీలి సంతోష్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.


కొత్త కరెంటు స్థంభాలు ఏర్పాటు చేస్తున్న దృశ్యం

## అల్వాల గ్రామంలో వరి కోనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయండి

**పెద్దమందడి, ఏప్రిల్ 25 ప్రభాతవార్త:**పెద్దమందడి మండలంలోని అల్వాల గ్రామానికి చెందిన స్థానిక సర్పంచ్ రాజమహేందర్ రెడ్డి రైతు వెంకట్ రెడ్డి వరి కొనుగోలు కేంద్రాలను వెంటనే ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేసుకున్నారు. ప్రస్తుత వర్షం భావ పరిస్థితుల నేపథ్యంలో తమ పంటను ఎక్కువ కాలం నిలువ ఉంచడం కష్టమవుతుందని వారు తెలిపారు. రైతులకు మాత్రం ఇప్పటికే పట్టకపోతే కొనుగోలు కేంద్రాలు లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు.గత మూడురోజుల క్రితం వరి ధాన్యం తడిసి ముద్దయిందని వారు గుర్తు చేశారు. గ్రామంలోని వరికొనుగోలు కేంద్రంలో వెంటనే ప్రారంభించాలని స్థానికసర్పంచ్ రాజమహేందర్‌రెడ్డి కోరారు.

## జనగణనలో ఎన్యుమరేటర్లదే కీలకపాత్ర

### భూత్పూర్ తహసీల్దార్ కిషన్‌నాయక్

**భూత్పూర్,ఏప్రిల్ 25,ప్రభాతవార్త :** జనగణనలో ఎన్యుమరేటర్లదే కీలకపాత్రుంటుందని,ఎన్యుమరేటర్లు జనాభా సేకరణలో పూర్తిగా పారదర్శకత వహించి గణన చేయాలని భూత్పూర్ తహసిల్దార్ కిషన్‌నాయక్ అన్నారు.భూత్పూర్ పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జనగణనపై గడిచిన మూడ్రోజులుగా నిర్వహించిన ఎన్యుమరేటర్ల శిక్షణ కార్యక్రమాలపై శనివారం నిర్వహించిన ముగింపు కార్యక్రమానికి తహసిల్దార్ కిషన్‌నాయక్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఎన్యుమరేటర్లకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మార్వో కిషన్‌నాయక్ మాట్లాడుతూ శిక్షణ పొందిన ఎన్యుమరేటర్లు క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సమర్థవంతంగా ఎదుర్కొని,పూర్తి అవగాహనతో జనగణన పూర్తి చేయాలని సూచించారు.తమకు కేటాయించిన ఇళ్లకు నెంబర్లను వరుసక్రమంలో కేటాయించుకోవాలని,అనంతరం ఇంటింటికి వెళ్లి వివరాలను విధిగా నమోదు చేయాలని అన్నారు.ప్రభుత్వం ప్రజలు స్వచ్ఛందంగా జనగణన వెబ్‌సైట్‌లో వివరాలను నమోదు చేసుకునేందుకు అవకాశం కల్పించిందని,దీనిపై విస్తృతమైన ప్రచారం చేయాల్సిన అవసరమెంతైనా ఉందని పేర్కొన్నారు.ప్రజలు స్వచ్చంగా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేలా చూడాలని ఎమ్మార్వో ఎన్యుమరేటర్లను కోరారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీడీఓ ఉమాదేవి మాట్లాడుతూ క్షేత్రస్థాయికి వెళ్లి జనగణన చేసే ఎన్యుమరేటర్లకు ఎటువంటి సమస్యలు తలెత్తకుండా చూస్తామని అన్నారు.మండల పరిధిలో జనగణన జరిగే ప్రతి గ్రామంలో ఎన్యుమరేటర్లకు ఇబ్బంధులు కల్గకుండా చూస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ వెంకటేష్,ఏఎస్ఓ జ్యోతి,ఫీల్డ్ ట్రైనర్స్ మహేష్,నితిష్‌కుమార్‌రెడ్డి ఉపాధ్యాయులు గుముడాల చక్రవర్తిగౌడ్ ఇతర ఉపాధ్యాయులు,ఎన్యుమరేటర్లు పాల్గొన్నారు. శిక్షణ పొందిన ఉపాధ్యాయులకు ఎమ్మార్వో జనగణన కిట్లను అందించారు.ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జనగణనను నిబద్ధతతో విజయవంతంగా పూర్తిచేస్తామని ఎన్యుమరేటర్లు,ఫీల్డ్ ట్రైనర్స్‌తో తహసిల్దార్ ప్రతిజ్ఞ చేయించారు.



జనగణనను విజయవంతం చేస్తామని ఎన్యుమరేటర్లచే ప్రతిజ్ఞ చేయిస్తున్న ఎమ్మార్వో

## దాతృత్వాన్ని చాటుకున్న మారుతి ఆప్టికల్స్ నిర్వాహకులు

**మక్తల్ టౌన్, ఏప్రిల్ 25 ప్రభాతవార్త :** మక్తల్ పట్టణంలోని మారుతి కంటి ఆసుపత్రి ఆప్టికల్స్ నిర్వాహకులు తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. పదిమంది వాహన డ్రైవర్లకు ఉచితంగా కంటి అద్దాలను అందజేశారు. గతంలో అనేక సేవా కార్యక్రమాల ద్వారా ఈ ప్రాంత నిరుపేదలకు ప్రతి ఆరు నెలలకు ఒకసారి ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేసి అవసరమైన వారిలో అత్యంత పేదలకు ఉచితంగా కంటి అద్దాలను అందిస్తూ వస్తున్నారు . అందులో భాగంగా అర్రీవ్ అలీవ్ కార్యక్రమంలో భాగంగా 10 మంది వాహన డ్రైవర్లకు మారుతి కంటి ఆసుపత్రి ఆప్టికల్స్ నిర్వాహకులు ఉచితంగా కంటి అద్దాలను పంపిణీ చేశారు. ఈ నెల 16న మక్తల్ పోలీస్ స్టేషన్ వద్ద వాహన డ్రైవర్లకు ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహించగా 30 ఏళ్ల క్రితం ప్రారంభించిన మారుతి ఆప్టికల్స్ నిర్వాహకులు మోహన్ భట్ ఆధ్వర్యంలో 60 మంది వాహన డ్రైవర్లకు కంటి పరీక్షలు నిర్వహించగా వారిలో 10 మందికి కంటి అద్దాలు అవసరం అని గుర్తించారు .ఈ మేరకు శనివారం రోజు మారుతి ఆప్టికల్స్ వద్ద డ్రైవర్లకు మారుతి ఆప్టికల్ యజమాని కొడంగల్ మోహన్ భట్ ఉచితంగా కంటి అద్దాలను అందజేశారు.గత 30 ఏళ్లుగా ప్రతి ఆరు నెలలకు ఒకసారి ఉచితంగా కంటి వైద్య శిబిరం నిర్వహించి అవసరమైన నిరుపేదలకు ఉచితంగా కంటి అద్దాలు అందిస్తున్నామని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. అందులో భాగంగా పోలీస్ శాఖ ఈనెల 16న వాహన డ్రైవర్లకు ఉచిత కత్తి వైద్య శిబిరం నిర్వహించిందన్నారు. ఆ సందర్భంలో ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహించాలని అవసరమైన వారికి కంటి అద్దాలను కూడా ఉచితంగా ఇస్తామని మేరకు 10 మంది వాహన డ్రైవర్లకు నేడు ఉచితంగా కంటి అద్దాలు అందించడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో మారుతి ఆప్టికల్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


కంటి అద్దాలు పంపిణీ చేసిన మారుతి ఆప్టికల్స్ నిర్వాహకులు

## బండయ్య గుట్టపై నూతన త్రి ఫేస్ విద్యుత్ లైన్ ఏర్పాటు

**కొల్లాపూర్, ఏప్రిల్ 25, ప్రభాతవార్త :** కొల్లాపూర్ మున్సిపల్ పరిధిలోనీ 10వ. వార్డు బండయ్య గుట్ట రఫీ ఇంటి సమీపంలో నూతన విద్యుత్ త్రి ఫెస్ లైన్ ఏర్పాటు చేసి చీకటిమయంగా ఉన్న బండయ్య గుట్ట ప్రదేశాన్ని వెలుతురు మయంగా చేసిన ఘనత మంత్రి జూపల్లి సహకారంతో కౌన్సిలర్ బొరెల్లి మహేష్ కే దక్కింది. ఈ సందర్భంగా కౌన్సిలర్ బొరెల్లి మహేష్ మాట్లాడుతూ వార్డు ప్రజలకు సేవా చేయడమే నా ముఖ్య కర్తవ్యం. అందులో భాగాంగానే శనివారం బండయ్య గుట్ట పై నూతన త్రి ఫేస్ విద్యుత్ లైన్ ఏర్పాటు చేయడం జరిగింది. చాలా రోజులుగా ఇక్కడి ప్రజలు విద్యుత్ సమస్యతో ఇబ్బంది పడ్డారు.ఈ రోజు వారికి సమస్య తీరడం సంతోషంగా ఉందన్నారు. అదే విధంగా త్వరలోనే బండయ్య గుట్టపై నూతన మినీ వాటర్ ట్యాంక్ నీ నిర్మించి త్రాగునీటి ఇబ్బంది కలగకుండా చేస్తా అని చెప్పడం జరిగింది. అదే విధంగా వార్డులో పలు చోట్ల విద్యుత్ స్తంభాలకు లైట్లు వేయించడం జరిగింది. వార్డు ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ఒకదాని తర్వాత ఒకటి పనులు జరుగుతున్నాయి. ప్రజల సహకారం కూడా తోడు కావాలని మంత్రి జూపల్లి కృష్ణారావు ఆధ్వర్యంలో 10వ.వార్డులో జరిగే అభివృద్ధికి ప్రతి ఒక్కరు తొడవలని కోరారు. వార్డు ప్రజలు మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి వర్యులు జూపల్లి కృష్ణారావు నాయకత్వం లో మా కౌన్సిలర్ బొరెల్లి మహేష్ మాకు కౌన్సిలర్ గా దొరకడం చాలా సంతోషంగా ఉందని, మేము సమస్యను చెప్పిన వెంటనే తమ స్వంత నిధులు పెట్టి మాకు విద్యుత్ లైన్ ఏర్పాటు చేయడం జరిగింది. అందుకు వార్డు ప్రజలందరి తరుపున మంత్రి జూపల్లి కృష్ణారావుకి మా కౌన్సిలర్ బొరెల్లి మహేష్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిరంజన్,చిన్న నిరంజన్, హబ్బు, చోటే , అలీ,శబద్దీన్, పాషా, ఖాదర్ పాషా, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.


నూతన త్రిఫేస్ విద్యుత్ లైన్ ఏర్పాటు చేస్తున్న దృశ్యం

## ముఖ్యమంత్రి చిత్రపటానికి క్షీరాభిషేకం

### వాసవి జయంతిని అధికారిక నిర్ణయంపై ఆర్యవైశ్య సంఘం హర్షం

**ఉప్పునుంతల, ఏప్రిల్ 25 ప్రభాతవార్త :** వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి ఉత్సవాలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించేందుకు తీసుకున్న నిర్ణయంపై మండల ఆర్యవైశ్య సంఘం సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఈ నిర్ణయం ఆర్యవైశ్యుల ఆధ్యాత్మిక, సాంప్రదాయ భావజాలానికి గౌరవం చాటినట్లేనని వారు పేర్కొన్నారు.ఈ సందర్భంగా మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో సర్పంచ్ చింత గాళ్ళ శ్రీనివాసులు, డిసిసి ఉపాధ్యక్షులు కట్టా అనంత రెడ్డి, ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి చిత్రపటానికి ఘనంగా క్షీరాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని సీఎం నిర్ణయాన్ని అభినందించారు. క్షీరాభిషేకం అనంతరం స్వీట్లు పంపిణీ చేసి ఆనందం పంచుకున్నారు.సంఘ ప్రతినిధులు మాట్లాడుతూ, వాసవి కన్యకా పరమేశ్వరి జయంతిని అధికారికంగా నిర్వహించడం ద్వారా రాష్ట్రంలోని ఆర్యవైశ్య సమాజానికి మరింత గౌరవం లభిస్తుందని అన్నారు. భవిష్యత్తులో కూడా తమ సమాజానికి సంబంధించిన పండుగలు, సంప్రదాయాలకు ప్రభుత్వం మద్దతు ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య సంఘం నాయకులు, పాపిశెట్టి కుమారస్వామి దాచేపల్లి సాయి రాం,బంధం బాల కృష్ణ, బంధం కరుణాకర్, బిల్లకంటి రవి, పాపిశెట్టి కిషన్, ఆర్య వైశ్యులు, ప్రముఖులు పాల్గొన్నారు.


వాసవి జయంతి వేడుకలు జరుపుకుంటున్న ఆర్య వైశ్యులు

## కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ సర్పంచ్

**వెల్దండ, ఏప్రిల్ 25 ప్రభాతవవార్త:**వెల్దండ మండల పరిధిలోని రాఘాయిపల్లి గ్రామ సర్పంచ్ సామ వెంకటయ్య శనివారం నూతన గ్రామపంచాయతీ భవనాన్ని నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ వెంకటయ్య బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈసందర్భంగా ఎంపీ మల్లురవి,ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిలు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సర్పంచ్ వెంకటయ్య మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పిసిబి మెంబర్ ఠాగూర్ బాలాజీ సింగ్, డిసిసి ఉపాధ్యక్షులు యెన్నం భూపతిరెడ్డి, దిశా కమిటీ సభ్యులు మోతిలాల్ నాయక్, మార్కెట్ చైర్మన్ ఉమా సంజీవ యాదవ్, మండల పార్టీ అధ్యక్షులు హరికిషన్ నాయక్, జక్కుల చిన్నజంగయ్యాయాదవ్,పుల్లయ్య,వివిధ గ్రామాల సర్పంచులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.


పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎంపీ, ఎమ్మెల్యే

## బాల్యవివాహాల నియంత్రణపై అవగాహన


మాట్లాడుతున్న డి.ఇందిర

**మహబూబ్‌నగర్,ఏప్రిల్25 ప్రభాతవార్త:**జిల్లా న్యాయ సేవా సంస్థ, మహబూబ్‌నగర్ ఆధ్వర్యంలో చైర్మన్ ఆదేశాల మేరకు డిఎల్ఎస్ఏ మహబూబ్‌నగర్‌కార్యదర్శి డిఇందిరా ఆధ్వర్యంలో మహబూబ్‌నగర్ స్టేట్‌హోమ్ ప్రాంగణంలో న్యాయఅవగాహన కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు.బాల్యవివాహాల నిర్మూలన బాలికల సంక్షేమంపై అవగాహన కల్పించారు.కార్యక్రమంలో బాల్యవివాహాల వల్ల కలిగే చట్టపరమైన పరిణామాలు, బాలల హక్కులు, బాలికల విద్య సాధికారత ప్రాముఖ్యతపై వివరంగా తెలియజేశారు.సమాజం బాల్యవివాహాలను అరికట్టడంలో ముఖ్యపాత్ర పోషించాల్సిన అవసరాన్ని వివరించారు.జిల్లా న్యాయ సేవాసంస్థ ప్రజలలో న్యాయ అవగాహన పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తామని తెలిపారు.ఈకార్యక్రమంలో డిడబ్ల్యుఓ జరీనాభేగం, సిడిపిఓరాధిక,సూపర్‌వైసర్స్,అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

## ఘనంగా ముగిసిన శ్రీశేష దాసుల ఆరాధన ఉత్సవాలు


కచేరి కార్యక్రమం దృశ్యం

**మల్దకల్ ఏప్రిల్ 25, ప్రభాతవార్త:** ప్రముఖ కర్ణాటక వాగ్గేయకారులలో ఒకరైన మల్దకల్ శ్రీశేష దాసుల 141 వ ఆరాధన ఉత్సవాలు శనివారం ఘనంగా ముగిశాయి. శ్రీ శేషదాసుల సన్నిధానంలో వారి ముని మనుమలైన దీరేంద్ర దాస్ రాఘవేంద్ర దాస్ విష్ణుదాస్ ఆధ్వర్యంలో ఉత్తరారాధన సందర్భంగా శ్రీ సత్యనారాయణ స్వామి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాయిచూర్ శేషగిరి దాస్ హాజరై దాసవాణి కార్యక్రమం ద్వారా పురందరదాసు విజయదాస్ గోపాలదాసుల శేషదాసుల సంకీర్తనలు ఆలకించగా పలువురుని మంత్రముగ్ధులను చేసింది. అనంతరం తీర్థప్రసాద వితరణ జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ స్వయంభు లక్ష్మీ ౖ వెంకటేశ్వర స్వామి దేవాలయం చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు, మోహన్ రావు శ్రీనివాస చారి మధుసూదనాచారి పట్వారీ అరవిందరావు బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## బాటసారులకు మజ్జిగ పంపిణీ


మజ్జిగ పంపిణీ చేస్తున్న దృశ్యం

**అచ్చంపేట, ఏప్రిల్,25 ప్రభాతవార్త:** వేసవి తాపంనుండి కొంత ముక్తి కలుగుతుందనే భావనతో బాటసారులకు మజ్జిగ పంపిణీ చెయ్యడం జరుగుతుందని సాదే రాజు అన్నారు. అచ్చంపేట పట్టణంలో అంబేద్కర్ కూడలి వద్ద గత మూడు సంవత్సరాలుగా పట్టణానికి చెందిన సాదే రాజు వివిధ గ్రామాలనుండి వచ్చే బాటసారులకు మజ్జిగ పంపిణీ చేయడం జరుగుతుంది. ఈ మజ్జిగ పంపిణీ వేసవి అయిపోయేవరకు ఉంటుందని వారు తెలిపారు. ఈ పంపిణీలో మహమ్మద్ సాదిక్, బబ్లూ , సంతోష్, పాల్గొన్నారు.

## పాగుంట వెంకన్న స్వామి వారిని దర్శించుకున్న జిల్లా వ్యవసాయ అధికారి


శాలువాతో సత్కరించిన ఆలయ అర్చకులు

**కెటిదోడ్డి ఏప్రిల్ 25, ప్రభాతవార్త:** మండల పరిధిలోని వెంకటాపురం గ్రామం లో వెలసిన పాగుంట శ్రీ శ్రీ లక్ష్మీ ౖ వెంకటేశ్వర స్వామి దేవాలయం నందు శనివారం జిల్లా వ్యవసాయ అధికారి వీరప్పనాయక్, మండల వ్యవసాయ అధికారులు రాజవర్ధన్ రెడ్డి,శ్రీలత, సీనియర్ అసిస్టెంట్ శ్రావణి స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకుల అధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి శాలువాతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు.

## విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి

**పెద్దమందడి, ఏప్రిల్ 25 ప్రభాతవార్త :** పెద్దమందడి మండల పరిధిలోని అమ్మపల్లి గ్రామాని కి చెందిన ముల్గరి హనుమంత్ రెడ్డి (65) విద్యుత్ షాక్ తో మృతి చెందాడు. కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం ఇంటిదగ్గర నీళ్ల మోటర్ పెడుతుండగా కరెంట్ షాక్ గురి కావడంతో గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే కొత్తకోట ప్రైవేట్ హాస్పిటల్‌కు తరలించగా అప్పటికే మృతి చెందడం జరిగిందని తెలిపారు. మృతుని కుటుంబాన్ని ప్రభుత్వపరంగా ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.


హనుమంత్ రెడ్డి (ఫైల్)

## రెండవ అంగన్‌వాడి కేంద్రంలో బాల్య సంరక్షణ దినోత్సవం


అంగన్‌వాడి కేంద్రంలో బాల్య సంరక్షణ దినోత్సవ దృశ్యం

**పెద్దమందడి, ఏప్రిల్ 25 ప్రభాతవార్త :** పెద్దమందడి మండల కేంద్రంలో అంగన్వాడి కేంద్రంలోని రెండవ అంగన్‌వాడి కేంద్రంలో శనివారం బాల్య దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడికి హాజరయ్యే చిన్నారుల అభివృద్ధి మైలురాళ్లు బరువులు ఎత్తులు ఆరోగ్య స్థితిగతులపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. అంగన్‌వాడి కేంద్రానికి చేరిన తర్వాత పిల్లల్లో వచ్చిన మార్పులు వారి అభివృద్ధి అంశాలను వివరిస్తూ తల్లిదండ్రులు గమనిస్తున్న పురోగతిపై సమగ్ర చర్చ జరిగింది, పిల్లల సమగ్ర వికాసానికి తల్లిదండ్రులు ఉపాధ్యాయులు మధ్య సమన్వయం అవసరమని సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యురాలు పద్మ, అంగన్‌వాడి టీచర్ రమాదేవి, పిల్లలు, తల్లిదండ్రులు పాల్గొని చిన్నారుల భవిష్యత్తు కోసం కృషి చేయాలని సంకల్పించారు.

# గత వైఫల్యాలను సరిదిద్దుతున్నాం..

- తెలంగాణలో ప్రజారంజకంగా ప్రజాపాలన
- కెసిఆర్ గౌరవంగా రాజకీయాల నుంచి వైదొలగాలి
- 30నెలల్లో 2వేల మందికి పైగా కళ్యాణ లక్ష్మి చెక్కులు
- అతి త్వరలో మరో 400 మందికి పంపిణీ చేస్తాం
- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



కళ్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేస్తున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, మేయర్ గుమ్మాల మమత శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఏప్రిల్25, ప్రభాతవార్త:** కేసిఆర్ గౌరవంగా రాజకీయాల నుంచి వైదొలగాలని అలా చేయడం వలన గౌరవంగా ఉంటుందని, తెలంగాణ ప్రజలు అభివృద్ధి, పారదర్శకత, సంక్షేమాన్ని కోరుకుంటున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం ఆ దిశగా బలంగా ముందుకు సాగుతోందని విప్ యెన్నం శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. మహబూబ్‌నగర్ పట్టణంలోని అంబేద్కర్ కళాభవన్‌లో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల కింద 436 మంది లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల అవసరాలను గుర్తించి ప్రజారంజకంగా పరి పాలన కొనసాగిస్తోందని, గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఉన్న లోపాలను సరిది ద్దుతూ వేగవంతమైన సంక్షేమ పాలన అందిస్తున్నామని తెలిపారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు గతంలో ఉన్నప్పటికీ, అవి సమర్థవంతంగా అమలుకాలేదని విమర్శించారు. చెక్కుల పంపిణీ ఆలస్యంగా జరిగి లబ్ధిదారులు ఇబ్బందులు పడేవారని, ప్రస్తుతం మాత్రం కచ్చితమైన మానిటరింగ్‌తో మూడు నెలల లోపే చెక్కులు అందజేస్తున్నామని చెప్పారు. గత 30 నెలల్లో 12 సార్లు చెక్కుల పంపిణీ చేసి సుమారు 2 వేల మందికి లబ్ధి చేకూర్చినట్లు వివరించారు. ఈరోజు 436 మందికి చెక్కులుఅందజేసి, త్వరలో మరో400 మందికి పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. మహబూబ్‌నగర్ నియోజకవర్గంలో సంక్షేమ కార్యక్రమాలు విస్తృతంగా అమలవుతున్నాయని, 32వేల మందిని రేషన్ కార్డుల్లో నమోదు చేసి, 14వేల కొత్త కార్డులు జారీ చేసినట్లు చెప్పారు. ప్రతి లబ్ధిదారునికి 6కిలోలసన్నబియ్యం అందజేస్తున్నామని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రైతులకు రూ.2 లక్షల పంట రుణమాఫీ వంటి పథకాలు ప్రజల జీవితాల్లో మార్పు తీసుకొస్తున్నాయని పేర్కొన్నారు. ఇందిరమ్మఇళ్ల పథకం ద్వారా నిరుపేదలకు గృహ వసతి కల్పిస్తూ వారి ఆత్మగౌరవాన్ని పెంచుతున్నామని, జూన్ 2న ప్రతి రేషన్ కార్డు కలిగిన కుటుం బానికి రూ.5 లక్షల ఇందిరమ్మ జీవిత బీమా" పథకాన్ని ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీపై ఘాటు విమర్శలు గుప్పించిన ఎమ్మెల్యే, కేసీఆర్ ప్రజలకు దూరంగా ఫాంహౌస్‌లో ఉంటూ రెండేళ్ల నాలుగు నెలల తర్వాత జగిత్యాల లో సభ నిర్వహించడం ప్రజలను ఆశ్చర్యానికి గురి చేసిందన్నారు. గత పాలనలో పథకాలు సరిగ్గా అమలుకాలేదని ప్రజలే గుర్తిం చారని, ఇప్పుడు అవేపథకాలు అమలుకావట్లేదని విమర్శించడం విడ్డూరమని అన్నారు. బీఆర్ఎస్ పాలనలో ప్రజలతో సంబంధం లేకుండా పరిపాలన సాగిం దని, ప్రస్తుత ప్రభుత్వం మాత్రం ప్రజల మధ్య ఉండి సమస్యలను పరిష్కరిస్తోందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అహర్నిశలు ప్రజల సేవలో నిమగ్నమై ఉన్నారని ప్రశంసించారు. బీఆర్ఎస్ పార్టీలో అంతర్గత విభేదాలు, కుటుంబ కలహాలు బహిర్గతం అవుతున్నాయని, కవిత వ్యాఖ్యలతో గత పాలన వైఫల్యాలు బయట పడుతున్నాయని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై భారీ ఖర్చులు చేసితక్కువ ప్రయోజనం కల్పించారని స్వయంగా కవిత ఆరోపించారని ఆయన గుర్తు చేశారు. రాబోయే ఎన్నికల్లో కూడా ప్రజలు కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మేయర్ గుమ్మాల మమత శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ మారే పల్లి సురేందర్ రెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సిరాజ్ ఖాద్రీ, డిసిసి ప్రధాన కార్యదర్శి రాములు యాదవ్, ప్రజాప్రతినిధులు, సాయిబాబా, నగర కార్పొరేటర్లు అధికారులు, పార్టీ నాయకులు, మహిళలు మరియు లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇంటింటికీ ఎన్ఎస్ఎస్ చైతన్యం

- మాదక ద్రవ్యాలు, వరకట్నంపై అవగాహన
- బాలికల విద్యకు ప్రాధాన్యం



సామాజిక సమస్యలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్న దృశ్యం




**మహబూబ్‌నగర్, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:** పాలమూరు యూనివర్సిటీ పీజీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్-I ఆధ్వర్యంలో దేవరకద్ర మండలం లక్ష్మీపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న ప్రత్యేక ఏడు రోజుల శిబిరం ఐదవ రోజున గ్రామం లో చైతన్య వాతావరణం నెలకొంది. వాలంటీర్లు సమాజంలో ఉన్న పలు సామాజిక సమస్యలపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టి ప్రజల లో చైతన్యం కల్పించారు. ఈ సందర్భంగా మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే ఆరోగ్య, ఆర్థిక, సామాజిక నష్టాలను ప్రజలకు వివరించారు. ముఖ్యంగా యువత మాదక ద్రవ్యాలకు బానిస కాకుండా ఉండాలని, కుటుంబ సభ్యులు కూడా అప్రమత్తంగా ఉండాలనిసూచించారు. అమ్మాయిల విద్య ప్రాధాన్యంపై మాట్లాడుతూ, ప్రతి కుటుంబం తమ కుమార్తెలకు ఉన్నత విద్య అందించాల్సిన బాధ్యత ఉందనివాలంటీర్లు వివరించారు. చదువుకున్న అమ్మాయి కుటుంబా నికే కాకుండా సమాజ అభివృద్ధికి కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. వరకట్నం ఒకసామాజిక కీడుఅని, దాని నిర్మూలనకు యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. వివాహాలను సరళంగా, ఆడంబరాలు లేకుండా నిర్వహించా ల్సిన అవసరాన్ని వివరించారు. అలాగే మూఢనమ్మకాల వల్ల ప్రజలు మోస పోవడం, ఆరోగ్య సమస్యలు ఎదుర్కోవడం వంటి ఘటనలను ఉదాహరణలతో వివరిస్తూశాస్త్రీయ దృక్పథాన్ని అలవరచుకోవాలని సూచించారు. ఆరోగ్య అవగా హన కార్యక్రమంలో భాగంగా వ్యక్తిగత పరిశుభ్రత, శుభ్రమైన తాగునీరు విని యోగం, సమతుల్య ఆహారం, వ్యాధుల నివారణ చర్యలపై గ్రామస్తులకు సూచనలు ఇచ్చారు. గ్రామ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా అనేక రకాల వ్యాధులను నివారించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా వాలంటీర్లు ప్లకార్డ్స్, నినాదాలతో ఇంటింటికి వెళ్లి ప్రజలను చైతన్య పరిచారు. కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మి ఆంజనేయులు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి యువత సేవా భావంతో ముందుకు రావడం అభినందనీయమని తెలిపారు. వార్డ్ మెంబర్ రాములు గ్రామస్తులు ఈ సందేశాలను ఆచరణలో పెట్టాలని సూచించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. రవి కుమార్ వలంటీర్ల సేవాభావాన్ని ప్రశంసించి, సమాజంలో మార్పు తీసుకురావడంలో ఎన్ఎస్ఎస్ పాత్ర కీలకమని పేర్కొన్నారు.

## పెద్దమందడి జడ్పీహెచ్ఎస్ పాఠశాలకు పూర్వ విద్యార్థి ఆర్థిక చేయూత



షెడ్ నిర్మాణం చేస్తున్న దృశ్యం

**పెద్దమందడి, ఏప్రిల్ 25 ప్రభాతవార్త:** పెద్దమందడి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు పూర్వ విద్యార్థి ఆయన ప్రస్తుతం హైదరాబాదులో న్యాయవాదిగా సేవలందిస్తున్నారు. మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు వనపర్తి జిల్లా కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ ఐ.సత్య రెడ తమ్ముడు ఐ.రవీందర్‌రెడ్డి రూ1.90లక్షల విరాళాన్ని అందించారు. పాఠశాల అభివృద్ధికి సహకరించాలన్న విజ్ఞప్తికి స్పందించిన ఆయన రూ .30 వేల విలువైన సీసీ కెమెరాలు అందించడంతోపాటు వాటర్ ప్లాంట్ ఏర్పాటు కోసం అవసరమైన రూ.1.60లక్షల విలువైనరేకులషెడ్ నిర్మాణానికి ముందుకు వచ్చి సహకరించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు నిర్మాణ పనులను ప్రారంభించి పర్యవేక్షిస్తున్న ఐ.సత్య రెడ్డి, ఐ.ప్రవీణ్ రెడ్డిలకు కూడా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శాంతన్న సిబ్బంది ధన్యవాదాలు తెలిపారు.

## నేడు కొలువు ధీరనున్న పాలకవర్గం

**ఉప్పునుంతల, ఏప్రిల్ 25 ప్రభాతవార్త :** మండలంలోని లత్తిపూర్ గ్రామ శివారులో ఉన్న కట్టమైసమ్మ దేవత దేవస్థానం ఆలయ పాలకమండలి ప్రమాణ స్వీకారంనేడు ఆదివారం ఉదయం 11 గం.లకు జరగనున్నట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు .తెలంగాణ ప్రభుత్వం దేవాదాయ ధర్మాదాయ శాఖ వారి ఆధ్వర్యంలో ఆలయ కమిటీ చైర్మన్‌గా ఎడ్ల నరేష్ యాదవ్ తో పాటు మూడవత్ లక్ష్మి, కొమ్మెర రవి, కడారి వెంకటేష్ యాదవ్, మారుపాకుల నిరంజన్ గౌడ్ , దేవర్ల మల్లయ్యలు నేడు ప్రమాణ స్వీకారోత్సవం చేయనున్నారు. ఆలయ నూతన కమిటీ చైర్మన్ ఎడ్ల నరేష్ యాదవ్ ముమ్మరంగా ఏర్పాట్లు చేశారు.

## పియులో ఫ్రెషర్స్ డే

**మహబూబ్‌నగర్ ఏప్రిల్25ప్రభాతవార్త:** పాలమూరు విశ్వవిద్యాలయంలోని ఎంసీఏ విభాగం ఆధ్వర్యంలో నూతనంగా చేరిన విద్యార్థులకు స్వాగతం పలుకుతూ శనివారం వెల్కమ్ పార్టీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి యూనివర్సిటీ పీజీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి. మధుసూదన్‌రెడ్డి ముఖ్య అతిథిగాహాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో కంప్యూటర్ యొక్క ప్రాముఖ్యత ఎంతో పెరిగిందని పేర్కొన్నారు. నేడు ఎంతటి విద్యను అభ్యసించినప్పటికీ కంప్యూటర్ పరిజ్ఞానం లేకపోతే సమాజంలో వెనుకబడే పరిస్థితి ఏర్పడుతుందని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తు మాత్రమే కాకుండా ప్రపంచ భవిష్యత్తు కూడా కంప్యూటర్ సాంకేతికత పైనే ఆధారపడి ఉందని ఆయన పేర్కొన్నారు. కాబట్టి ఎంసీఏ కోర్సు పూర్తి చేసిన ప్రతి విద్యార్థికి మంచి ఉద్యోగ అవకాశాలులభించి జీవితంలో స్థిరపడే అవకాశాలు విస్తృతంగా ఉన్నాయని సూచించారు. అనంతరం ఎంసీఏ విభాగం అధిపతి డాక్టర్ సబితా మాట్లాడుతూ కంప్యూటర్ రంగంలో నేడు విప్లవాత్మక మార్పులు చోటు చేసుకున్నాయని తెలిపారు. ముఖ్యంగా కృత్రిమ మేధస్సు ద్వారా విస్తృతమైన విజ్ఞానాన్ని పొందవచ్చని, పోటీ ప్రపంచంలో ఉన్నతమైన భవిష్యత్తును నిర్మించుకోవడానికి కంప్యూటర్ రంగంలో ఉన్న అనేక అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. డా. ఎం.డి.గౌస్‌మొయినోద్దీన్, మాట్లాడుతూ కంప్యూటర్ సైన్స్ ప్రస్తుత సమయంలో సమాజంలో అందరికీ ఉపయోగపడేటువంటి కోర్స్ కంప్యూటర్ సైన్స్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్లేస్‌మెంట్ సెల్ అధికారి డాక్టర్ ఎస్.ఎన్. అర్జున్ కుమార్, ఫ్యాకల్టీ సభ్యులు డాక్టర్‌త్రివిక్రమ్, స్వర్ణలత , ఇతర అధ్యాపకులు విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఈఏపీ సెట్ మాక్ టెస్ట్



**మహబూబ్‌నగర్, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:** విద్యార్థులకు ఆన్‌లైన్ ఎంట్రెన్స్ టెస్ట్ పైన అవగాహన కల్పించేందుకు ఎప్ సెట్ మాక్ టెస్ట్ నిర్వహించారు. ఈ విషయాన్ని మహబూబ్ నగర్ ఫస్ట్ పర్యవేక్షకులు గుండా మనోహర్ తెలిపారు. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి సహకారంతో పయనీర్ కార్యక్రమం ద్వారా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు ఉచితంగా శిక్షణఅందిస్తున్నారు. ఈకార్యక్రమం లో భాగంగా, జయప్రకాశ్ నారాయణ కాలేజ్ ఆఫ్ ఇంజ నీరింగ్ అండ్ టెక్నాలజీలో 92 మంది విద్యార్థులకు మాక్ టెస్ట్ నిర్వహించారు. విద్యార్థులకు విద్యా సంవత్సరం ప్రారంభం నుంచే అనుభవజ్ఞులైన అధ్యాపకులతో లాంగ్ టర్మ్ శిక్షణ ఇవ్వబడింది. అలాగే ఇంటర్మీడియట్ పరీక్షల అనంతరం షార్ట్ టర్మ్ కోచింగ్ కూడా అందిస్తున్నారు. మాక్ టెస్ట్ ద్వారా విద్యార్థులకు ఆన్‌లైన్ ఎంట్రెన్స్ పరీక్షలపై అవగాహన కల్పించడం ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు. ఈ పరీక్షలో పాల్గొనడం వల్ల విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెరగడమే కాకుండా పరీక్షలపై ఉన్న భయం తగ్గుతుందని చెప్పారు. గత సంవత్సరం నిర్వహించిన ఎప్ సెట్ లో 116 మంది విద్యార్థులుమంచి ర్యాంకులు సాధించి, ఇంజనీరింగ్, ఫార్మసీ, అగ్రికల్చర్ కోర్సుల్లో ఉచిత సీట్లు పొందినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా జేపీఎన్‌సీ చైర్మన్ రవి కుమార్‌మాట్లాడుతూ ఆన్‌లైన్‌పరీక్షల్లో ప్రశ్నలను ప్రశాంతంగా చదివి సమాధానాలు గుర్తించాలని, తొందరపడకుండా సమా ధానాలు ఇవ్వాలని సూచించారు. ఎమ్మెల్యే విద్యా సేవలు అభినందనీయమని తెలిపారు.



మాట్లాడుతున్న జేపీఎన్‌సీ చైర్మన్ రవికుమార్

## అరుదైన ఆపరేషన్ చేసిన మైత్రి ఆసుపత్రి వైద్యులు

**అచ్చంపేట, ఏప్రిల్ 25 ప్రభాతవార్త:** పట్టణంలోని మైత్రి హాస్పిటల్లో వైద్యులు అరుదైన శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించారు. వివరా ల్లోకి వెళితే రాకొండ గ్రామానికి చెందిన అలివేలు (45) అనే మహిళ కడుపు నొప్పితో హాస్పిటల్‌కు వచ్చారు. ఆమెను పరీక్షించి వైద్యులు స్కానింగ్ నిర్వహించగా ఆమె కడుపులో అండాశయ కణితిని గుర్తించారు. అనంతరం అత్యంత జాగ్రత్తలతో శస్త్రచికిత్స చేసి10 కేజీల కణితిని సురక్షితంగా తొలగించారు. ప్రస్తుతం రోగి ఆరోగ్యం క్షేమంగా ఉందని వైద్యులు తేజస్విని తెలిపారు. డా.తేజస్వి, డా.ప్రదీప్ రాజ్ నేతృత్వంలోని వైద్య బృందం ఈ క్లిష్టమైన ఆపరేషన్ ను విజయ వంతంగా పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. అదేవిధంగా కేవలం రెండేళ్లలోనే ప్రజల విశ్వా సాన్ని సంపాదించామని హాస్పిటల్‌యాజమాన్యం ఆనందం వ్యక్తం చేసింది. హాస్పిటల్ ప్రారంభం నుంచి ఇప్పటివరకు 500కు పైగా సిసెక్షన్లు, 100కు పైగా సాధారణ ప్రసవాలు విజయవంతంగా నిర్వహిం చామని, ప్రజల ఆదరణతోనే ఈ విజయాలు సాధ్యమయ్యాయని తెలిపారు. నల్లమలప్రాంత ప్రజలకు మరింత వైద్య సేవలు అందిస్తామని తెలిపారు.



ఆపరేషన్ చేసి కణితిని తొలగించిన వైద్యులు

## బిటి రోడ్డు పనులకు బ్రేక్..

- ఆగిన బీటీ రోడ్ల పనులతో ప్రజలకు తప్పని తిప్పలు
- ప్రారంభించి 18 నెలలు అయినా పూర్తికాని పనులు..
- కాంట్రాక్టర్ కు బిల్లులు చెల్లింపులో జాప్యం..?



**బాలానగర్, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:** కాంట్రాక్టర్కు డబ్బులు చెల్లించక పోవడం వల్లే పనులు నిలిచిపోయాయి అంటూ ఆర్ అండ్ బి అధికారాలు తెలపడం అందర్నీ ఆశ్చర్యానికి గురి చేస్తున్నది. బాలానగర్ నుంచి గంగాపూర్ వరకు చేపట్టిన బీటీరోడ్డు పనులు అర్ధాంతరంగా ఆగిపోయాయి. ఆరు నెలల్లో పనులు పూర్తయితాయి అని స్వయంగా ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి ప్రకటించినా పనులు నేటికీ పూర్తి కాకపోవడంతో ఇటు వాహనదారులు అటు సామాన్యులు నానా ఇబ్బందులు పడుతున్నారు. వివరాల్లోకి వెళ్తే...బాలానగర్ మండల కేంద్రం నుండి..పెద్దరేవల్లి, తిరుమలగిరి, లింగంపేట మీదుగా గంగాపూర్ వరకు బీటీ రోడ్డు, తిరుమలగిరి నుండి హథిరాం తాండ వరకు, తిరుమలగిరి నుంచి పలుగు తాండా వరకు, చిన్నరేవల్లి నుండి పెద్ద చెల్కాతాండ, తదితర తండాల పరిధిలోని బీటీ రోడ్డు కంకర పరిచి వదిలేశారు. ఈ రోడ్లపై పెద్ద వాహనాలు వెళుతున్నప్పుడు వెనకాల వచ్చే ద్విచక్ర వాహనాల దారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పనులు నిదానంగా సాగుతుండడంతో ఆయా గ్రామాల ప్రజలు, ప్రయాణికులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు పనులు ఏడాదిలోపు పనులు పూర్తి చేస్తామని ప్రజాప్రతినిధులు హామీ ఇచ్చినప్పటికీ, ఇప్పటివరకు పనులు పూర్తి కాకపోవడంతో ప్రజలు అసహనం లోనవుతున్నారు. మరో నెల రోజుల్లో వర్షాకాలం ప్రారంభం కానుండటంతో, పనులు మరింత ఆలస్యం అయ్యే అవకాశం ఉందని ఆయా గ్రామాల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ పరిస్థితుల్లో రాబోయే ఏడాది వరకు రోడ్డు పనులు పూర్తి కావడం కష్టమని వారు చెబుతున్నారు. ఈ విషయంపై సంబంధిత కాంట్రాక్టర్లను వివరణ కోరగా, ఇప్పటివరకు చేసిన పనులకు బిల్లులు అందకపోవడంతో రోడ్డు పనులు పూర్తిచేయలేకపోతున్నామని తెలిపారు. ఇప్పటికే రోడ్డుపై కంకర మాత్రమే పరచి ఉండటంతో.. ద్విచక్ర వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పలుచోట్ల ప్రమాదాలు కూడా చోటుచేసుకుంటున్నా యి. ఈ నేపథ్యంలో స్థానిక ఎమ్మెల్యే స్పందించి, వెంటనే బీటీ రోడ్డు పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని బాలానగర్ మండల ప్రజలు కోరుతున్నారు. రోడ్డు పనులు ఎందుకు ఆలస్యం అవుతున్నాయి అన్న విషయాన్ని ఆర్అండ్‌బి ఏ ఈ రాజేష్ ను వివరణ కోరగా రోడ్డుపన్నుల విషయంలో ఆలస్యంజరుగుతున్నది వాస్తవమేనని కాంట్రాక్టర్కు బిల్లులు చెల్లించినందుకే పనులు మధ్యంతరంగా నిలిచిపోయాయని ఆయన తెలిపారు.

## ట్రాక్టర్ స్టీరింగ్ చేతబట్టి.. దుక్కి దున్నిన మంత్రి జూపల్లి



**కొల్లాపూర్, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:** రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు శనివారంపొలం బాట పట్టారు. ఖరీఫ్ సీజన్ ముంగిట, తన సొంత వ్యవసాయ క్షేత్రంలో రైతు అవతారమెత్తి సాగు పనులకు శ్రీకారం చుట్టారు. స్వయంగా ట్రాక్టర్‌ను నడుపుతూ పొలాన్ని దున్ని, విత్తనాలు వేసేందుకు నేలను సిద్ధం చేశారు. రైతుల కష్టాలు తనకు తెలుసని, రైతు దేశానికి వెన్నెముక అని మంత్రి పేర్కొన్నారు. రాష్ట్రంలోవ్యవసాయాన్ని లాభసాటిగామార్చి రైతును రాజును చేయడమే లక్ష్యంగా ముందుకెళ్తున్నామని అన్నారు. సేద్యాన్ని లాభసాటిగా మార్చే సమగ్ర వ్యవసాయ విధానాలను అమలు చేస్తున్నామని చెప్పారు.

## ఎమ్మెల్యే జీఎంఆర్‌చే వరి కొనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవాలు నేడు

**భూత్పూర్, ఏప్రిల్ 25, ప్రభాతవార్త :** దేవరకద్ర ఎమ్మెల్యే గవినోళ్ల మధుసూధన్‌రెడ్డి(జీఎంఆర్)నేడు భూత్పూర్ పట్టణ, రూరల్ ప్రాంతాల్లో వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్నారని పీఏసీఎస్ సీఈఓ రత్నం నేడొక ప్రకటనలో తెలిపారు. ఎమ్మెల్యే జీఎంఆర్ 26న ఉదయం 9.30గంటలకు కొత్తమొల్గర, పదిన్నర గంటలకు భూత్పూర్ పట్టణ కేంద్రంలోని కేజీబీవీకి సమీపంలోని మైదానంలో వరికొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తారని రత్నం తెలిపారు. రైతులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## పిడుగు పడి వ్యక్తి మృతి



**అచ్చంపేట, ఏప్రిల్, 25 ప్రభాతవార్త:** బల్మూరు మండలంలోని మైలారం గ్రామంలో శనివారం సాయంత్రం పిడుగు పడి సలేశ్వరం వయసు (19) అనే యువకుడు మృతి చెందాడు. రోజువారీగా పొలం పనులకు వెళ్లిన సందర్భంలోపిడుగు పడి తనసొంత వ్యవసాయ పొలంలో మరణించినాడు, ఆయనతో పాటు గేదె కూడా మరణించినది. విషయం తెలుసుకున్న బల్మూరు మండలం కాంగ్రెస్ నేతలు మల్ రెడ్డి వెంకట్ రెడ్డి కాశన్న యాదవులు బాధితుని వెంటనే 108లో అచ్చంపేట ప్రభుత్వ ఆసుపత్రి తీసుకురాగా అప్పటికే మరణించినట్లు వైద్యులు నిర్ధారించారు. ఈ విషయంపై స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ కు వివరించగా బాధిత కుటుంబానికి అండగా ఉంటామని చెప్పడం జరిగింది అన్నారు.

## శ్రీపోతులూరి వీరభద్రస్వామి ఆరాధనోత్సవాలు

**మహబూబ్‌నగర్, ఏప్రిల్, 25 ప్రభాతవార్త:** శ్రీశ్రీశ్రీ పోతులూరి వీరభద్రస్వామి వారి ఆరాధనోత్సవాల సందర్భంగా మహబూబ్‌నగర్ నగరంలో ఘనంగా నిర్వహించిన రథోత్సవం భక్తి పరవశంలో సాగింది. ఈ వేడుకలకు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, పోతులూరి వీరభద్రస్వామి వారు తమ కాలజ్ఞానం ద్వారా భవిష్యత్తు విషయాలను ముందుగానే తెలియజేసి ప్రజలకు అవగాహన కల్పించిన మహనీయులని కొనియాడారు. ఆయన ఉపదేశాలు సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తాయని, మన జీవితాల్లో నైతిక విలువలను పెంపొందించుకోవడానికి అవి ఎంతో ఉపయుక్తమని అన్నారు. స్వామివారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో నగర డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్‌రెడ్డి, పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ కమిటీ సభ్యులు బి.ప్రభాకరాచారి, కె.బ్రహ్మయ్య చారి, పాండాయ చారి, మణికొండ నర్సింహా చారి పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి




ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

**వెల్దండ, ఏప్రిల్, 25 ప్రభాతవార్త:** ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్‌భీమానాయక్ పాల్గొని మాట్లాడుతూ... పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా దోమల వ్యాప్తిని అరికట్టవచ్చని, తద్వారా మలేరియా రహిత సమాజాన్ని నిర్మించవచ్చని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డాక్టర్ సింధు, సూపర్వైజర్లు సుమిత, కవి, ఏఎన్ఎం. జహంగీర్ బీ, ఆశా కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఆడబిడ్డ పెళ్లికి సర్పంచ్ ఆర్థిక చేయూత



పెళ్లి కానుక అందజేస్తున్న సర్పంచ్

**వెల్దండ, ఏప్రిల్ 25 ప్రభాతవార్త:** వెల్దండ మండలంలోని రాచూరు గ్రామానికి చెందిన గున్నేళ్ళ శ్రీనివాస్ గ్రామ సర్పంచ్ ఎన్నికలలో సర్పంచ్‌గా గెలిస్తే ఆడబిడ్డ పెళ్లికి రూ.10,116లు అందిస్తానని ఇచ్చిన హామీ మేరకు గెలిచిన నాటినుండి గ్రామంలో జరిగే ఆడబిడ్డల పెళ్ళికి ఆర్థిక సహాయం అందిస్తూ కుటుంబాలకు అండగా నిలుస్తున్నారు. శనివారం గ్రామానికి చెందిన శ్యామలమ్మ ఐలెన్ కూతురు పెళ్లికి 10,116ల పెళ్లి కానుక అందించారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు సురేష్ రెడ్డి, శంకర్, శ్రీను, మధార్ గంగాధర్, రమేష్, కృష్ణయ్య, జంగయ్య, ఎల్లయ్య, మల్లయ్య, పాండు, రాజశేఖర్‌తో పాటు తదితరులు ఉన్నారు.

## రేపు పియులో ప్లేస్మెంట్ డ్రైవ్

**మహబూబ్‌నగర్, ఏప్రిల్25, ప్రభాతవార్త:** పాలమూరు విశ్వవిద్యాలయం పీజీ కళాశాలలో 27న ఉదయం 10:00 గంటల నుండి క్యాంపస్ ప్లేస్‌మెంట్ డ్రైవ్ నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ డి. మధుసూదన్‌రెడ్డి తెలిపారు. బి.ఎస్సీ, ఎం.ఎస్సీ (కెమిస్ట్రీ !! మైక్రోబయాలజీ), బి.ఫార్మసీ!! ఎం.ఫార్మసీ నాలుగో సెమిస్టర్ చదువుతున్న విద్యార్థులు, అలాగే2024, 2025 !! 2026 పూర్వ విద్యార్థులు తమ రెస్యూమ్, ట్రూ కాపీలు, ఆధార్ కార్డులతో క్యాంపస్ ప్లేస్‌మెంట్ డ్రైవ్‌కు హాజరు కావాలని సూచించారు. విద్యార్హతను బట్టి నెలవారీ జీతం 18000 నుండి 22000 వరకు ఉంటుంది. ప్రొడక్షన్, క్వాలిటీ కంట్రోల్ మరియు క్వాలిటీ అస్యూరెన్స్ విభాగాలలో ట్రైనీ సూపర్‌వైజర్, ట్రైనీ అప్రెంటిస్‌షిప్ ఖాళీలు కూడా ఉన్నాయని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలమూరు విశ్వవిద్యాలయం ప్లేస్‌మెంట్ ఆఫీసర్ డాక్టర్ ఎస్.ఎన్. అర్జున్ కుమార్ పాల్గొన్నారు.